316031

Reg. No. 1118. విడిపత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 4-4-1944 No 3

ఇంఫాల్ ముట్టడికి శత్రువ్యూహం

నాగా పర్వతములలో భీకర పోరాటము

మధ్య బర్మారంగంలో విమానయుద్ధం: 4 శత్రువిమానాల నష్టం

జనరల్ విన్‌గేట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:

ఆరఖాన్ రంగంలో నేడు కొత్తమార్పేమీ లేదు. బుధిడాంగ్ ప్రాంతంలో పహారాదళాలకు ఘర్షణలు తటస్థించాయి. శత్రువుకు నష్టం కలిగింది. కలడాన్‌లో ఆఫ్రికను పహారాసంచలనం యథావిధిగా జరుగుతున్నది. ఏప్రిల్ 1-వ తేది రాత్రి టిడ్డిం ఇంఫాలులమ్యగనున్న రస్తాను చేరటానికి ప్రయత్నించిన జపాను దళాన్ని మనవారు తరిమివేశారు. టాము - పాలెల్‌రోడ్డు పైన శత్రువు తుపాకులు కాల్చాడు.

ఇంఫాలుకు తూర్పున పర్వతప్రదేశంలో మన పహారాదళాలు శత్రువు నెదిర్చి శత్రువుకు నష్టాలు కలిగించాయి. కొహిమాకు తూర్పుదిక్కున కొండప్రదేశంలో పోరు జరుగుతున్నది.

మధ్యబర్మాలో విమానాశ్రయాలమీద ఏప్రిల్ 2 తేదీ మన ఫైటరు విమానాలు దాడిచేసి విమాన యుద్ధంలో 4 శత్రు విమానాలను నేలమీద 8 విమానాలను ధ్వంసం చేసినవి. బహుశా మరి రెండు శత్రువిమానాలుకూడా ధ్వంసమైనవి.

అన్నిరంగాల్లోను విమానదాడులు సలపటంవల్ల మనకు వాటిల్లిన నష్టం 2 విమానాలుమాత్రమే, అని ఆగ్నేయ ఏషియా సైకళేబిరంనుంచి నేడు వెలువడిన ప్రకటన చెబుతోంది.



శత్రువ్యూహ ప్రాప్తి

నాగాశ్రేణులలో శత్రువు బ్రహ్మాకుసీలా విజృంభించాడు. టిడ్డింటామూరంగాలనుండి యుద్ధముమ్మరం ఇంఫాల్ ప్రాంతాలకు మారింది. ఇంఫాలుకోసం

2 పేజీ చూడుము.

లోకు 50 మైళ్ల దూరాన సోవియట్ విజృంభణం

ఒడెస్సారంగంలో నాజీసేనల దుస్థితి

రుమేనియాలో సోవియట్ సేనలు

మాస్కో, ఏప్రిల్ 3:

రష్యనుసేనలు ప్రుత్ నదిని దాటి రుమేనియాలో అడుగుపెట్టినవి అని రష్యా విదేశాంగమంత్రి మాల్టావ్ రుమేనియా ఎడ రష్యా వైఖరిని విపరిస్తూ చెప్పాడు. రుమేనియా పరిత్రతను భంగపరచాలనిగాని, సంఘనిర్మాణాన్ని మార్చాలనిగాని తమ సంకల్పం కొదనిగూడా చెప్పాడు. అయితే ప్రుత్ నదిని ఎక్కడ దాటారో చెప్పలేదు జస్సీప్రాంతంలో ఈపని జరిగివుండవచ్చునని రాయిటరు విలేఖరి వ్రాశాడు.

44-వ జర్మను రెజిమెంటు పూర్తిగా రష్యనులు పట్టుకున్నారు. కిషినెల్‌రంగంలో మరొక జర్మనుసేన నాశనమైంది. 400 మంది జర్మన్లు మరణించారు. ఒడెస్సారంగంలో శత్రువులు ఆయుధాలు ఇతర సరంజామా గాయపడ్డవారిని వదలి పారిపోతున్నారనీ 500 మంది జర్మన్లు ఖయిదీలుగా పట్టుపడ్డారని సోవియట్ ప్రకటన తెలుపుతోంది.

ఒడెస్సాకు 21 మైళ్లలో

ఒడెస్సాకు 21 మైళ్లలో రష్యను సేనలు వచ్చి పడినయి గ్రిగుల్ ముఖద్వారానవున్న కొబ్రికో రష్యనువశమైంది. అదీగాక ఒడెస్సాకు పశ్చిమదిశనువున్న అలెగ్జాండ్రావాకొనూడా రష్యనుసేనల వశమైందని మలినోవ్‌స్కీ సేనలు నల్లసముద్ర గోడ్డునుండావచ్చి గ్రిగుల్‌నదీ ముఖద్వారాన్ని దాటినవి.

మలినోవ్‌స్కీ సేనలు ఒడెస్సాపైకి త్వరితగతిని ఉత్తర ఈశాన్య తూర్పు దిశలనుంచి తరలిపోతున్నయి. రోడ్లు బురదగానే వున్నయి. అకాలపు మంచు కురుస్తోంది. 'అయినా రోజుకు 20 మైళ్ళ చొప్పున జర్మనుసేనలకు తెరవిలేకుండా ముందుకు నడుస్తున్నాయి. కోస్తారోడ్డున పోయేసేనలను జర్మనులు దిట్టంగానే ఎదిరిస్తున్నారు.

వ పేజీ చూడుము



పాలాదీవిపై పిరంగి దెబ్బలు

ట్రక్ నౌకాశ్రయంమీద విమానదాడి

న్యూయార్క్, ఏప్రిలు 2:

ట్రక్ 1300 మైళ్లు పశ్చిమముగాను ఫిలిప్పైనులకు 550 మైళ్లు తూర్పుగాను యున్న జపానువారి బలమైన నౌకాశ్రయంమీద అమెరికను నౌకాదళము చేసిన పట్టిడి అత్యంత దారుణముగా జరిగినట్లు వర్ణింపబడుచున్నది. ఆ పెరికను నౌకలు పాలామీద పిరంగులు ప్రయోగించు ఉద్దేశ్యంతో ఆ దీవిని దరిచేరినవన్నవార్త తెలియవచ్చుటకిదియే మొదటి పర్యాయము.

శుక్రవారంనాడు వచ్చి క్యూగినీ ఉత్తరతీరాన హోలాండియామీద జరిగిన తాకిడి కూడా పాలానుండి ట్రక్‌వరకు శత్రుస్థావరాలమీద మిత్రసేనలు సాగిస్తున్న దాడులలో చేరినదే.

శత్రుస్థావరాలపై విమానదాడి

అమెరికను విమానాలు మధ్య పెసిఫికులోని మార్షల్స్‌దీవులు మొదలు కారోలైన్సులోని ట్రక్‌వరకు యుండే శత్రుస్థావరాలమీద అమెరికను విమానాలు కొత్తగా దాడులు గావించెనని అడ్మిరలు నిమిట్సు ప్రకటన తెలుపుచున్నది.

లిబరేటరు విమానాలు ట్రక్‌దీవియందలి డబ్లాన్ అను స్థలమును బాంబుచేసి పెద్దమంటలు లేపెను. ఇతర విమానాలు మార్షల్స్‌యందలి శత్రుస్థావరాలన్నిటినీ పేయందలి లక్ష్యాలను బాంబుచేసెను. అమెరికను విమానాలన్ని భద్రంగా తిరిగి వచ్చెను.

పెసిఫికులో ఒక లక్ష శత్రుసేనకు దిగ్బంధనం

వాషింగ్టన్, ఏప్రిల్ 2:

దక్షిణ నైరుతి పెసిఫికు ప్రాంతాలలో మిత్రసేనలు చుట్టవేసియున్న దీవులందు రమారమి ఒక లక్ష శత్రుసేన చిక్కుకొనియున్నది. వారు ఆహారంలేక యైనా మాడవలెను, లేదా గుండ్లదెబ్బలకు గురియైనా కావలసియున్నదని యుద్ధశాఖ ప్రకటన తెలుపుచున్నది. జపాను సేనలకు సప్లయిలు అందజేయుటకు వచ్చుచున్న ప్రతి 10 నావలలో తొమ్మిది నావలు ముంచబడుచున్నవి. ఈ కారణమువల్ల అచ్చటి జపానుసేనలస్థితి కడుదుర్భరముగా నున్నది. రాయిటరు.

బడోలియోతో సమాధానం

ఇటలీ రాజు తొలగనవసరంలేదు!

ఇటలీ కమ్యూనిస్టు పార్టీ సూచనలు

నేపిల్స్, ఏప్రిల్ 1:

రాజు విక్టర్ ఇమాన్యుయల్ తొలగిపోకుండానే, అన్ని పక్షముల బలం కలిగిన ప్రభుత్వాన్ని ఇటలీలో తక్షణం స్థాపించవలెనని ఇటలీ కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత ప్రభుత్వ ప్రతిపక్షవర్గము లన్నింటికీ తెలియజేయ నిశ్చయించింది.

మాస్కోలో 17 ఏండ్లు ప్రవాసంలో వుండి వారంరోజుల క్రితం నేపిల్స్ నగరానికి తిరిగివచ్చిన పార్టీ నాయకుడు ఎర్కోలీ పార్టీ ఆశయాన్ని నేడు బహిరంగంగా ప్రకటించెను.

కమ్యూనిస్టుపార్టీ ఇందుకై మూడు ముఖ్యసూత్రములను ప్రతిపాదించినది. మొదటి విషయం. ఫాసిస్టు వ్యతిరేక సంస్థలన్నీ ఏకంగావలెను. ఆ తర్వాత ఇటలీ ప్రభుత్వపక్షాన నడిచేసంయుక్తయుద్ధసంఘముల కార్యక్రమ ప్రజాతంత్ర ధోరణిలో నిర్ణయం కావలెను. ఈ పద్ధతుల ననుసరించే ఇటలీ జాతీయప్రభుత్వం స్థాపన గావలెను.

పగ సాధించరాదు.

"యూనిటా" (ఐక్యం) పత్రికలో ఎర్కోలి జాతీయ ప్రభుత్వవిధానాన్ని ఇట్లు వివరించెను. "పగ సాధించరాదు. ఉదాహరణకు, సైన్యంలోనుండి అనభవజ్ఞులను, సమర్థులను ఆఫీసర్లను తొలగించరాదు. యుద్ధ వ్యవహారానికి వారి సేవ అత్యవశ్యం.

"కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతరీత్యా రిపబ్లిక్ (రాజరికం లేని ప్రజాతంత్ర ప్రభుత్వం) సూత్రాన్నే ఆమోదిస్తుంది. అందుచేత ఇటలీని రిపబ్లిక్‌గా మార్చివేసేటందుకు సమయోచితంగా పార్టీ ప్రయత్నం చేస్తుంది. ప్రస్తుతానికి మాత్రం ఆ సమస్యను లేవదీయరాదు."

రాజుగారికి ప్రత్యామ్నాయం

ఎర్కోలి ప్రకటన మూలంగా లిబరేషన్ ఫ్రంట్ (ప్రభుత్వ ప్రతిపక్షకూటం) కార్యక్రమంలో మార్పురాగలదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఊహిస్తున్నాడు. ఇదివరకు ఆకూటం సిద్ధంచేసిన ప్రణాళికలోని సూచనలకు ఎదురుసూచనలను కొన్నింటిని కమ్యూనిస్టుపార్టీ చేసినట్లున్నది. ఒక నిర్ణీతకాలంవరకు విక్టర్ ఇమాన్యుయల్ రాజకార్యభారాన్ని ఒక 'లెఫ్టినెంటు జనరల్' చేతికి అప్పగించి వెళ్లవలెనని అందులో ఒక సూచన యని ఊహింపదగునని రాయిటర్ విలేఖరి సందేశం. ఆవిధంగా గనక రాజుచేస్తే, ఆయన కొంతకాలంవరకు రాజ్యంలేని వాడే అవుతాడు.

స్ఫోర్జా అభిప్రాయమేమిటి?

ఎర్కోలి అభిప్రాయంతో కౌంటు కార్లో స్ఫోర్జా (ఒక ప్రతిపక్షవర్గనాయకుడు) సంపూర్ణంగా ఏకీభవించడంలేదు విక్టర్ ఇమాన్యుయల్ 'పదచ్యుతి' అనే మాట లేకుండా సాధారణంగా రిటైర్ అయిపోయి, తనకుమారుడు ప్రిన్స్ అంబెర్టోను లెఫ్టినెంట్ జనరల్‌గా నియోగించి వెళ్లినప్పటికీ తప్పురాలేదని స్ఫోర్జా అభిప్రాయం. కాని ఇప్పటిబడోలియో ప్రభుత్వం అంటే ఆయనకు గిట్టదు. నూతన ప్రభుత్వం దీనికంటే సంపూర్ణంగా భిన్నమైనదిగా వుండవలెనని ఆయన పట్టువల.

మార్షల్ బడోలియో అధ్వర్యంలోనే ప్రభుత్వంలో పాల్గొనడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా వున్నారని నిన్న ఎర్కోలి గావించిన ఒక అనుబంధప్రకటనలో సూచింపబడినది.

ప్రతిపక్షవర్గములలో అనేకులు కమ్యూనిస్టు పార్టీసూచనలకు ప్రతికూలంగా వున్నారు.

రేపు నేపిల్స్‌నగరంలో ప్రతిపక్షవర్గములన్నీ కలిసి ఎన్నుకున్న కార్యనిర్వాహకవర్గం సమావేశమై కమ్యూనిస్టుపార్టీ సూచనలను సమాలోచన చేస్తుంది.

బర్మారంగంలోని 14 వ సేన అధిపతి డబ్లియు. జె. స్లిమ్ గారు

జపాన్ - రష్యా సంబంధం

రష్యా, అమెరికాలకు ఉత్తరప్రత్యుత్తరాలు

లండన్, ఏప్రిల్ 1:

అరువు-కవులువిధానాన్ని యూరప్ యుద్ధానంతరం మూడుసంవత్సరాలపాటు అమలులో వుంచవలసిందని రష్యా అమెరికాను కోరగా, జపానుతో బ్రిటన్ అమెరికాలు సాగించే యుద్ధంలో రష్యా సహకారం సెఆపేక్షతులో, రష్యాకోర్కెను అమెరికాప్రభుత్వం అంగీకరిస్తుందని ప్రస్యుత్తరత చెల్లిందని 'సండే అబ్జర్వర్' విదేశాంగ వ్యవహారవిలేఖరి తెలియజేస్తున్నాడు.

అమెరికాసూచనకు రష్యా ఆవునని, కాదని ఏమీ అనక ఊరకున్నది. అమెరికాకూడా రష్యా కోర్కెపట్ల అదేవైఖరిని అవలంబించింది.

రష్యా ఏమాటా చెప్పకుండా వుండే పక్షంలో, ఉత్తరోత్తర ఏవిధమైన వైఖరిని అవలంబించవలసిందీ అమెరికా ఆలోచిస్తున్నదని అబ్జర్వర్ విలేఖరి అంటున్నాడు.

డోడూమా హైడ్రో ఎలెక్‌ట్రిక్ స్కీము

ఒరిస్సా అసెంబ్లీలో ప్రధాని ప్రకటన

కటకం, మార్చి 31:—

డోడూమా జలపాతంయొక్క హైడ్రో ఎలెక్‌ట్రికు స్కీముకు వ్యవహరించే భారం మదరాసు ప్రభుత్వానికి ఒప్పజెప్పతూ ఒడంబడిక జరిగిందని తెలిసిన సమాచారం గూర్చి చర్చించుటకు శ్రీమతి సరళాదేవి గారు అడ్జర్నమెంటు ప్రతిపాదన నోటీసు యిచ్చియున్నట్లు ఒరిస్సాశాసన సభాధ్యక్షుడు తెలిపెను.

ఈ విషయమై యింకా ఏ విధమైన నిర్ణయము జరుగలేదని సభానాయకుడు శ్రీ పర్లాకిమిడి మహారాజుగారు తెలిపి ఏదైనా నికర నిర్ణయము జరిగేముందు శాసనసభ యొక్క అభిప్రాయము, సలహా నైకొనబడునని నుడివిరి. అందువల్ల అడ్జర్నమెంటు ప్రతివాదన ప్రతిపాదింపబడలేదు. కోరాపుట్ జెయిలు సిబ్బంది ఒక రాజకీయ ఖైదీని పీడించినందున ఆతడు ఆత్మహత్య చేసుకొన్నవిషయం నిజమేనాయని శ్రీమతి సరళాదేవిగారొక ప్రశ్న అడిగిరి. అలా యేమీ జరుగలేదని ప్రభుత్వం వారు తెలిపిరి.

ఇంఫాల్ ముట్టడికి శత్రువ్యూహం

నాగా పర్వతములలో భీకర పోరాటము

మధ్య బర్మారంగంలో విమానయుద్ధం: 4 శత్రువిమానాల నష్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:

ఆరఖాన్ రంగంలో నేడు కొత్తమార్పేమీ లేదు. బుధిడాంగ్ ప్రాంతంలో పహారాదళాలకు ఘర్షణలు తటస్థించాయి. శత్రువుకు నష్టం కలిగింది. కలడాన్‌లో ఆఫ్రికను పహారాసంచలనం యథావిధిగా జరుగుతున్నది. ఏప్రిల్ 1-వ తేది రాత్రి టిడ్డిం ఇంఫాలులమ్యగనున్న రస్తాను చేరటానికి ప్రయత్నించిన జపాను దళాన్ని మనవారు తరిమివేశారు. టాము - పాలెల్‌రోడ్డు పైన శత్రువు తుపాకులు కాల్చాడు.

ఇంఫాలుకు తూర్పున పర్వతప్రదేశంలో మన పహారాదళాలు శత్రువు నెదిర్చి శత్రువుకు నష్టాలు కలిగించాయి. కొహిమాకు తూర్పుదిక్కున కొండప్రదేశంలో పోరు జరుగుతున్నది.

మధ్యబర్మాలో విమానాశ్రయాలమీద ఏప్రిల్ 2 తేదీ మన ఫైటరు విమానాలు దాడిచేసి విమాన యుద్ధంలో 4 శత్రువిమానాలను నేలమీద 8 విమానాలను ధ్వంసం చేసినవి. బహుశా మరి రెండు శత్రువిమానాలుకూడా ధ్వంసమైనవి.

అన్నిరంగాల్లోను విమానదాడులు సలపటంవల్ల మనకు వాటిల్లిన నష్టం 2 విమానాలుమాత్రమే, అని ఆగ్నేయ ఏషియా సైకళేబిరంనుంచి నేడు వెలువడిన ప్రకటన చెబుతోంది.

శత్రువ్యూహ ప్రాప్తి

నాగాశ్రేణులలో శత్రువు బ్రహ్మాకుసీలా విజృంభించాడు. టిడ్డింటామూరంగాలనుండి యుద్ధముమ్మరం ఇంఫాల్ ప్రాంతాలకు మారింది. ఇంఫాలుకోసం

2 పేజీ చూడుము.

"హిందూమహాసముద్రంలో శత్రుచర్యలు అధికమైనవి"

ఆగ్నేయాసియా వైమానికాధికారి ప్రకటన

కొలంబో, ఏప్రిల్ 2:

హిందూమహాసముద్రంలో, బంగాళాఖాతంలో శత్రుచర్యలు అధికమవుతున్నవని నేడు ఆగ్నేయ ఆసియా కమాండ్ వైమానికదళ ఆఫీసర్ సర్ రిచర్డు పీర్స్ ప్రకటించెను. ఇటీవల ఈయన సింహళంలో గల సంరక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేసెను.

వైమానికులతో ఒక ప్రసంగంలో ఆయన ఇట్లనెను. "శత్రువు మనతో సహకారం సెఆపడంలేదు. సంఘర్షణలు లేకపోవడానికి అదే కారణం. కాని త్వరలోనే మీకు చేతినిండా పని వుంటుంది."

భారతతీరాలపై శత్రుచర్యలు

నౌకాశాఖ ప్రకటన:— ఆరకాన్ తీరంలోని భారతనౌకాదళాలు 30 వేల మైళ్లు శత్రుప్రాంతాల్లో తిరిగి వచ్చినయి. 43 సార్లు శత్రులక్ష్యాలపై దాడి జరిపినయి. నాఫనదీ ముఖద్వారంనుంచి ఐరావతి డెల్టావరకు తిరిగి గుండ్లు గుప్పించిని లక్ష్యమంటూ లేదు. 250 మైళ్లు శత్రుకోస్తాలోనూ 26 వేల గుండ్లు వర్షించబడినయి. శత్రువిమానాలు మిత్రనౌకా యత్నాలు విఫలంచేయ చాలాసార్లు ప్రయత్నించినయి. సంవత్సరాది ప్రాంతాల శత్రువిమానాల దాడిని ధైర్యంగా ఎదుర్కొన్నారు. తరువాత 15 రోజులకు మన నౌకలపై విమానాలు మరఫిరంగులను కాల్చినయి. జనవరి 25 తేదీన పోరాట విమానాలను పంపారు. మార్చి 10 వ తేదీన రెండు గంటలుపైగా బక్క నౌకభరతం పట్టించినయి. తిరిగి మార్చి 18 వ తేదీన ఒక శత్రువిమానం నౌకలపైకి వచ్చినది. ఇంతజరిగినా మన నౌకలు మొక్కపోలేదు !

రష్యాకు అమెరికా యుద్ధసప్లయిలు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 2:

సోవియట్ రష్యాకు అమెరికా 10 లక్షల టన్నుల యుద్ధసప్లయిలను ముందుండుసామగ్రిని ఈసంవత్సరం మొదటి రెండునెలలలో సరఫరా చేసిందని అధికారరీత్యా ప్రకటించబడినది. 1943 జనవరి, ఫిబ్రవరి మాసాలలో 6 లక్షల 70 వేల టన్నులు సప్లయిఅయినది. 1942 లో జనవరి, ఫిబ్రవరి మాసాలలో 2 లక్షల 20 వేల టన్నుల సప్లయి జరిగింది.

భారత స్వరాజ్య సాధనకు బ్రిటిషుప్రజలు తోడ్పడాలి

లండన్ సభలో కృష్ణమీనన్ విజ్ఞప్తి

లండను, ఏప్రిల్ 2:

భారత స్వరాజ్య సాధనకు భారత ప్రజానీకం గావించే కృషికి బ్రిటిషు ప్రజాతంత్ర ప్రజానీకం తోడ్పడవలెనంటూ ఇండియాలీగ్ ప్రతినిధి కృష్ణమీనన్ గారు నేడు 2000 మంది గల ప్రతినిధుల సభలో ఉపన్యసించెను. సభ్యులు కామన్వెల్త్, కమ్యూనిస్టు పార్టీలకు సంబంధించినవారు. కార్మికసంస్థలు, లేబర్ పార్టీ శాఖలు, సహకార సంఘములకు సంబంధించినవారనేకులు ఈ ప్రతినిధులలో గలరు.

భారతదేశంలో బ్రిటిష్ జైళ్లలో పడివున్న 15000 మంది స్త్రీపురుషులను విడిపించవలసిందిగా కృష్ణమీనన్ గారు కోరిరి. ఎమెరీ ఇండియామంత్రిగా వున్నంతకాలం ఇండియాలో శాంతిచేకూరదు గనక ఎమెరీ పోవలెనని తాము కోరితిమని మీనన్ గారు ప్రకటించిరి. అట్లాంటి ప్రణాళిక ఇతర దేశములకు వలెనే ఇండియాకును వర్తించగలదని, భారతజాతీయ ప్రభుత్వ స్థాపనకై సంప్రదింపులు ఆరంభం కావలెననీ వారు సూచించిరి.

దక్షిణులకొత్తమరతులపై ఫ్లాండు ఆలోచన

స్టాక్‌హోమ్, ఏప్రిల్ 2:

రష్యనులు సూచించిన కొత్తి సంధి షరతులను గురించి ఫిన్లాండుప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

మంగళవారంనాడు ఫిన్లాండు పార్లమెంటులో హాసికి ప్రత్యేకుడై సంధి షరతులను స్పష్టీకరించగలడని విషయజ్ఞులు భావిస్తున్నారు.

పకిస్థానుకు పంజాబు ముఖ్యస్థానం

ఎం. ఏ. జిన్నా ప్రసంగం

లాహోరు, ఏప్రిల్ 2:

ఈవారం లాహోరులో జరిగిన ఒక బహిరంగసభయందు అధ్యక్షుడు మాండల్ నవాబు గారు ముస్లింలీగు అధ్యక్షుడు యం. ఏ జిన్నాగారిని సభ్యులకు పరిచయమొనర్చుచూ జిన్నాగారు త్వరలోనే లాహోరును శాశ్వత స్థావరంగా చేసుకొనే అవకాశమున్నదని తెలియజేసిరి.

జిన్నాగారు తరువాత మాట్లాడుతూ యిట్లు నుడివిరి. పంజాబు మంత్రివర్గమున యుండే హిందూ సిక్కుమంత్రులు వారి వారి సంఘాల యోగక్షేమాను సంరక్షించుకొనేందుకు పాటుపడునట్లు బహిరంగముగా ప్రకటిస్తున్నారుగాని ముస్లిం ప్రతినిధులు తమ సంఘంయొక్క యోగక్షేమ విషయమై అట్టి శ్రద్ధను ప్రదర్శించుటలేదు ముస్లిములకు సరియైన న్యాయం కలుగకుండుట విచారకరము. గనక పంజాబు ముస్లిములు తమ సంఘమును బలపరుచుకొనేందుకు పట్టుదలతో యత్నించవలెను. పంజాబులో నేను పాకిస్థాన్ ప్రచారం చేయరాదని కొందరికి అభిప్రాయమున్నట్లు దోచుచున్నది. బొంబాయికన్నా పంజాబు పాకిస్థానుకు ముఖ్యస్థానము. తన వాదము ఒప్పుకోనట్టి హిందువులు కొన్నాళ్ళ తరువాతనైనా ఒప్పుకోతప్పదు. జిన్నాగారి ఉపన్యాసం ముగిసిన తరువాత సర్దార్ షౌకత్ హయత్ ఖాన్ గారు పబ్లికువర్కు మంత్రి మాట్లాడిరి. అ. ప్రె.



ఆక్రమిత యూరప్ విమానదాడి

జర్మన్ విమాన ఉత్పత్తి కేంద్రవిధ్వంసం

లండను, ఏప్రిల్ 1:

మిత్రవిమానాలు నిన్నరాత్రి హానోవరులో క్రెఫెల్డు ఏకెన్ అను స్థలములను బాంబుచేసి, శత్రుజలములలో మందుగనులను నాటినవని విమానశాఖప్రకటన తెలుపుచున్నది. విత్రవిమానాలన్నీ భద్రముగా తిరిగివచ్చెను.

మార్చిలో పడవేసిన బాంబులసంఖ్య

మార్చినెలలో రాత్రిసమయములందు గావించిన దాడులలో 8000 పైగా బ్రిటిష్ విమానాలు పాల్గొని జర్మనీమీదను యితర శత్రుస్థావరాలమీదను 28 వేల టన్నుల బాంబులు పడవేసెను.

స్టట్‌గార్టుమీద ఒకదాడిలో వైయ్యిటన్నులకు మించియు మార్చి 22 వ తేదీని ఫ్రాంకుఫోర్టు మీద 930 టన్నులకంటె ఎక్కువగను బాంబులు వేయబడెను. అన్నిరంగాలలో 553 ఆర్. ఏ. యఫ్. విమానాలు నష్టమైనవి. శత్రువుకు 343 విమానాలు నష్టమయ్యెను.

రష్యా - పోలండులమధ్య మరొకపేచీ

లండన్, ఏప్రిల్ 2:—

పోలండులో రహస్యంగా నాజీవిరుద్ధ చర్యలు సాగించే దేశభక్త బృందములు రష్యన్ సైన్యములతో కలిసి పనిచేస్తూ వుండగా, ఒక పోలండు సైనికుని కోర్టు మార్షల్ జేసి రష్యావారు వానిని కాల్చివేశారని పోలండు ప్రభుత్వం అమెరికా బ్రిటను ప్రభుత్వాలకు ఫిర్యాదు చేసింది.

మిత్రవిమానాలు అధికసంఖ్యగా దాడి వెడెలి స్టీర్ అనుచోట గల విమానోత్పత్తి కర్మాగారమును బాంబుచేసెను వియన్నా పట్టణపశ్చిమమున 90 మైళ్లు దూరములో గల యీ స్థలమందు జర్మనులు విమానాలను తయారుచేస్తున్నారు. మన విమానాలను కొన్ని శత్రువిమానాలు అటకాయించెను. శతఘ్నుల అగ్నివర్షముకూడా తీవ్రంగా నుండెను. రాయిటరు.

రష్యా - పోలండులమధ్య మరొకపేచీ

లండన్, ఏప్రిల్ 2:—

పోలండులో రహస్యంగా నాజీవిరుద్ధ చర్యలు సాగించే దేశభక్త బృందములు రష్యన్ సైన్యములతో కలిసి పనిచేస్తూ వుండగా, ఒక పోలండు సైనికుని కోర్టు మార్షల్ జేసి రష్యావారు వానిని కాల్చివేశారని పోలండు ప్రభుత్వం అమెరికా బ్రిటను ప్రభుత్వాలకు ఫిర్యాదు చేసింది.

రష్యాకు అమెరికా యుద్ధసప్లయిలు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 2:

సోవియట్ రష్యాకు అమెరికా 10 లక్షల టన్నుల యుద్ధసప్లయిలను ముందుండుసామగ్రిని ఈసంవత్సరం మొదటి రెండునెలలలో సరఫరా చేసిందని అధికారరీత్యా ప్రకటించబడినది. 1943 జనవరి, ఫిబ్రవరి మాసాలలో 6 లక్షల 70 వేల టన్నులు సప్లయిఅయినది. 1942 లో జనవరి, ఫిబ్రవరి మాసాలలో 2 లక్షల 20 వేల టన్నుల సప్లయి జరిగింది.

రాజమండ్రి మునిసిపాలిటిపై రద్దు నోటీసు

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 1:—

రాజమండ్రి మునిసిపాలిటీని ఎందుకు రద్దుచేయకూడదో 15 రోజులలో తెలుపమని మునిసిపల్ చైర్‌మన్‌గారికి చెన్నపురి ప్రభుత్వమువారు నోటీసు నిచ్చిరి. ఈ ఆర్డరు తెలిసినమేర వచ్చెను. స్వ. వి.

కావలెను

శ్రీ కనకదుర్గాలయము, బెజవాడ

శ్రీ అమ్మవారికి, బాల, అన్నపూర్ణ, లక్ష్మి, సరస్వతి, గౌరి, మహిషాసుర మర్దని, త్రిపురసుందరి మొదలగు అలంకారములు చేయుట ఆ దేవాలయపు అర్చకులకు నేర్పుటకు ఒక సమర్థుడైన ఉపాధ్యాయుడు కావలెను. తగిన పారితోషికి మియ్యబడును తమ యోగ్యతలను తెలియకేయుచూ ఈ క్రిందివారికి వివరాస్తు సంపుకొనవలెను.

మేనేజింగు ట్రస్టీ,
శ్రీ దుర్గామల్లేశ్వరదేవస్థానం, బెజవాడ

నోటీసులు

శ్రీకాకుళం సబు కోర్టులో
O. S. 36/30 V. S. C. E. P. 41/43

వాది (D.H):-విజ్ఞాపురపు కోదండరావు పంతులుగారు.

ప్రతివాదులు (JDs):- వసంతరావు, బుచ్చి సుందరరావు పంతులుగారు వగైరాలు.

పై నెంబరు అమలు మొత్తం రూ.బాకీ నిమిత్తం ప్రతివాదుల తాలూకు పాలకొండ తాలూకా కోరాడ దీని మగురా రామి నాయుడు వల్ల అగ్రహారం పెట్టు పెరక పల్లములు సుమారు యే 1100/-లు వక లాటు గానున్నూ డిటో గ్రామంలో యున్నియ 24-0 లు పరిమితిగల పెట్టు పల్లం భూములు రెండవ లాటు గానున్నూ పై కోర్టు వారి యొక్కటే 22-4-1944 దిన వేలం వేయించబడును. పాడుకొనదలచిన వారు పై కోర్టువారి యొక్కటే హాయిదానాడు హాజరయి పాడుకొనవలెను.

1, 2 లాట్లు తే 3-10-31 దిన ప్రతివాదులు భాగ్యమల్ సాహుకారుగారి పేర ప్రాసిన రు 11,000 లు తనఖా బాకీకిన్ని 28-6-34 తేదీన ప్రతివాదులు శివప్రసాద్ సాహుకారుగారి పేర రు 3480-1-9 లుకు వ్రాసియిచ్చిన తనఖా బాకీకిన్ని లోబడి సర్కారువారివాటా 1-వలాటు రు 14,000లు 2-వలాటు రు 6,000

వి. సీతారామయ్య,
డిక్రీహోల్డరు తరఫు ఆడ్వొకేటు.

శ్రీకాకుళం సబ్ కోర్టులో
O. S. 68/37 E. P. 53/43.

వాది:—గంగాధరభట్ల వెంకటేశం.

J. Ds.—శ్రీజనార్దనపాత్రి దివాన్ బక్షి మహాపాత్రుడు వగైరా.

పై నెంబరులో ప్రతివాదులు వాదికి చెల్లించవలసిన డిక్రీమొత్తం వగైరాలకై విశాఖపట్నం గంజాం సోంపేట గుడి బారువా ఖండం ప్రొప్రైటరీ ఎస్టేటు సాలీనా రు1000లు పేష్కసు చెల్లే జప్తుకాబడిన బారువ గ్రామములోయున్న నడిపిపాలం యిస్తూ సుమారు యే 172 లుగల ప్రతివాదులు నాస్కు అనుభవములో యున్న పల్లంభూములలో గేదెల తాతయ్య, తాండవ సూరన్న, యిర్రబాబన్న, మంగలిగౌరు, పొంగరి నరసింహులు, యిర్రపుమణి, యజ్జల వీరన్న, కేలు రాజయ్య, గుర్రాల రాజయ్య, లొట్లపు చిన్నోడుగార్లు పాసులో యున్న యే 29 ల భూములు 26-3-44 తేదీ పగలు గం. 10 లకు వేలం కాబడును. సర్కారుపాట రు 14,500/-లు.

శ్రీపాద బ్రహ్మయ్య,
వాది వకీలు.

మద్రాసు కార్పొరేషను, మద్రాసు

మద్రాసు కార్పొరేషన్ శిశు రక్షణ కేంద్రాలకు 1944-45 సం॥రా శుభ్రమైన ఆవుపాలు సప్లయి చేయుటకు 10-4-1944 సోమవారం మ॥ 3 గం॥లవరకు రిపన్‌బిల్డింగ్సులో మద్రాసు కార్పొరేషన కమిషనరుగారిచే నీయబడిన టెండర్లు తీసికొనబడును. కార్పొరేషన్ ప్రైజుకీలో టెండరు డిపాజిటుక్రింద రు 200/-ల చెల్లించి సదరు చలానా టెండరుతో జతపరచి పంపవలెను. టెండరు ఫారములు ఫారము 1 కి రు 1/-వంతున శిశురక్షణ సీక్షనుయొక్క లేక సూపరింటెండెంటు గారి వద్దనుండి తీసికొనవచ్చును. ఉత్తరము, సెంట్రల్, దక్షిణ జోనులకు పాలు సప్లయి చేయుటకు వేర్వు విడివిడిగా తెలుపవలెను

మిగతా వివరములు శిశురక్షణ సీక్షను యొక్క లేక సూపరింటెండెంటుగారినుండి తెలిసికొనవచ్చును.

రిపన్ బిల్డింగ్సు
30-3-1944

టి. పుల్లారెడ్డి,
కమిషనరు

కుష్ఠు, బొల్లి వైగెరా
మేహమచ్చలు, సెగ, సవాయిబ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

సాలసుగంధితైలం
సర్వమేహము, మేహపొలుపు, మచ్చలు, చర్మ రోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం
20 రూ॥ డబ్బి రు 1-12-0 వి పి. రు. 0-9-0
పి. శి. ఎ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా,
మదరాసు ప్రాంత —7 రిజిస్టర్డు మెడిసిన్, జాగ్రత్తకు, పెట్టిన టాకిన్ ఎడుగుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర శు॥ ఏకాదశి
1944సం॥ ఏప్రిల్ 4 మంగళవారం

మం॥ ఏ ప 3-15 త్రిశేష ఉ 8-20 వర్జ్య రా 8-35 మొ 10 21 కు.

శు॥ ద్వాదశి ఏప్రిల్ 5 బుధవారం:

బు॥ ద్వా పా 5-19 మఘ ప 19-53 వర్జ్యం రా 7-44 మొ 9-30 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ చైత్ర శు॥ ఏకాదశి
మంగళవారము

ఆర్థిక బిల్లు చట్టమైనర్పబడినది

భారత శాసనసభ రెండు పర్యాయములు తిరస్కరించిన ఆర్థికబిల్లును రాజప్రతినిధి తన ప్రత్యేకాధికార ప్రయోగము వలన చట్టమైనర్చెను. రైలు చార్జీల హెచ్చింపును నిలుపుదల చేయదలచిరని, ఈ విషయమున శాసనసభలో ఒక ప్రకటన చేయనున్నారని తెలియుచున్నది.

శాసనసభా తిరస్కారమును పొందిన ఆర్థికబిల్లును రాజప్రతినిధి చట్టము చేసి తీరునని పూర్వానుభవమును బట్టి అందరూ అనుకొనినదే. శ్రీబుల్లాభాయి దేశాయి గారు చాటినట్లు, గత అయిదు సంవత్సరములలోగా శాసనసభ రెండు వందల తీర్మానములు, సవరణలు ఆమోదించినది. కాని కార్యవర్గము మాత్రము వాటి నేవీ ఆమోదించలేదు. అందువల్ల ఆర్థికబిల్లును రాజప్రతినిధి చట్టరూప మిచ్చెనన్న విషయము ఎవరికి ఏమాత్రము ఆశ్చర్యం కలిగించదు.

ఐతే ఈ చర్యవల్ల ప్రభుత్వ వైఖరి సంపూర్ణముగా తేటతెల్లమైనది. భారత రాజకీయసమస్యా పరిష్కారమునకు, కాంగ్రెసులీగు సఖ్యతయొక్క ఆవశ్యకతను గురించి క్షణక్షణమూ, పనస వల్లించినట్లు వల్లించడము తప్ప తీరా, సఖ్యత కలిగే సూచనలు, అవకాశములు తటస్థిల్లినపుడు, పెడముఖము పెట్టెదరనీ, నిజముగా వీరికి హిందూ ముస్లిము సఖ్యత రావలెనను ఇచ్ఛలేదని కాంగ్రెసు-లీగుపక్షములు సమష్టిగా తిరస్కరించిన బిల్లును రాజప్రతినిధి సర్టిఫై చేయుటవల్ల బోధపడుచున్నది. ఈ రెండుపక్షములు సమష్టిగా చేసిన సూచనలను ఆచరణయందు పెట్టుటకు ప్రభుత్వము ప్రయత్నించినగాని, సమష్టి భావమసేది పెంపొందదు.

ఈసందర్భములో ప్రభుత్వము వారి వైఖరి, వేవెలు ప్రభువు ప్రథమ రాజకీయ ఉపన్యాసభాషణములనే అనుసరించి ఉన్నది. భారతదేశము ఏకఖండముగా నుండవలెనని, ఆ ఆశయమునకు సంపూర్ణముగా వ్యతిరేకమై, భారతదేశమును, ఖండములుగా చేయదలచిన క్రిప్సు సూచనలు, ఉపసంహరింపబడలేదని తమ ఉపన్యాసములో తెలిపిరి. భారతసమస్యా పరిష్కారము యుద్ధము ముగిసేవరకు ఆగనవసరంలేదని తెలిపిరి. కాని, దాని కనుకూలమైన పరిస్థితులను కల్పించుటకు అభిమతమును కనుబరచుట లేదు.

ఈ సమస్య శాసనసభ కాంగ్రెసు-లీగు పక్షముల సమష్టి ప్రయత్నములు, భారత సమస్య పరిష్కారావరోధములతొలగింపుకు కూడ సాధనమవునేమో అని ఆశిస్తూ ఉండగా గాంధి మహాత్ముని విడుదల కోరకపోయిన ప్రభుత్వమువారు కాంగ్రెసు వారితోనూ లీగు వారితోనూ సంప్రతింపులు జరుపసిద్ధముగా నున్నట్లు మా ఢిల్లీ విలేఖరి వార్తను పాఠకులు గమనించియుందురు. దేశనాయకత్వమునుండి గాంధిజీని వేరుచేయ వలెనని ప్రభుత్వోద్దేశమైనట్లు దీనివల్ల విశదమవుచున్నది. ఈ విధమైన షరతును పెట్టి పరిష్కారకాలమును దూర మొనర్చవలెనని ప్రభుత్వమువారి ఉద్దేశమైన సరే. పరిష్కారమును కాంక్షించినట్లయితే ఈ షరతును పెట్టటంలో అర్థంలేదు. ఈ పద్ధతి చివరికి రాజగోపాలాచారి గారు కూడా ఒప్పుకుంటారని తోచదు. గాంధిజీని త్రోసిరాజని భారతసమస్యను పరిష్కరించ ప్రయత్నించడం కన్న దానిని విరమించడమే మంచిది. ఒకవైపున సరిహద్దున యుద్ధం ప్రారంభమయినా ప్రభుత్వం ఈ విధమైన సంకుచిత దృష్టిని ప్రదర్శించటం శోచనీయమనడంలో సందేహంలేదు. గాంధిజీపైనగాని తదితర నాయకులపైనగాని, ఆగస్టు తీర్మానం చేసినారన్న కారణం తప్ప, మరొక నేర మేమో చెప్పలేక కాలనిర్ణయం లేకుండా వారిని నిర్బంధంలో ఉంచి, చివరికి దేశ పరిస్థితులను పునర్విమర్శను చేయటానికి కూడా వారొకరితో ఒకరు సంప్రతించటానికి ప్రభుత్వమువారు ఒప్పమన్నపుడు బయట నున్న కాంగ్రెసు వాదులు గాని, అసెంబ్లీ సభ్యులు గాని రాయబారములు జరిపి కార్యసిద్ధి పొందలేరని, వేరే చెప్పనవసరము లేదు. గౌరవ ప్రతిష్ఠలు ప్రభుత్వమునకే గాక, ప్రజలకు, ప్రజానాయకులకు కూడ కలవని ప్రభుత్వమువారికి తెలియనిది కాదు.

స్త్రీ కార్మిక సహాయోద్యోగి

ఢిల్లీ, ఏప్రిలు 2:

శ్రీ సి. ఎ. రాధాబాయి ఎం. లిటు గారు అసిస్టెంటు లేడి లేబరు వెలిఫేరు ఆఫీసరుగ ఇండియాప్రభుత్వంవారిచే నియమింపబడిరి. ఈమె స్త్రీకార్మికుల శ్రేయస్సుగూర్చి పనిచేయును. ఇటువంటి ఉద్యోగులు యిదివరలో నీగురు పనిచేయుచున్నారు.

రాధాబాయిగారు పట్టము పొందినాక ఆరేండ్లు మదరాసు విశ్వవిద్యాలయంలో పారిశ్రామిక, కార్మిక, ఆర్థికసమస్యలను పరిశోధనచేసి, "ద. ఇ. స్త్రీకార్మికులు" అని ఒక గ్రంథంవ్రాసి, మదరాసు విశ్వవిద్యాలయం ఫెల్లోగా నియమింపబడెను.

పాలస్తీనాలో ఆందోళన

ఒక సార్జంటు హత్య: 60-మంది అరబ్బుల అరెస్టు

జెరుసలెం, ఏప్రిలు 2:—

హైఫానగరంలో శనివారం నాడు కుట్రదారుల కాల్పులకు గురియైన పోలీసు సార్జంటు నేడు మరణించెను.

కుట్రదారులు మాటోపాయంచేత పోలీసు అధికారులను చిక్కించుకుని, వారిపై దుమికిరని తెలుస్తున్నది. గాయపడిన ఒక వ్యక్తిని వచ్చి తీసుకుపర్చండని పోలీసుఅధికారులకు కుట్రదారులు తెలిపినట్లు చేసినారు. పోలీసులు నిస్సహాయస్థానికి రాగానే కుట్రదారులు వారిపైదుమికినారు.

ఆతర్వాత పోలీసులు అర్ధరాత్రివేళ వివిధనగరములలో సోదాలుచేసి, దాడులు జరిపి దాదాపు 60 మందిని కుట్రదారులను అరెస్టుచేసి, మిలిటరీ యీవాసస్థానములను, ఆయుధములను మరుగుండు సామగ్రిని వశపరచుకొనిరి.

కుట్రదారులనదుము విరోధి గనక, ఇరుకర్షూయుత్తరువు అమలులో వుండనక్కరలేదని అధికారులు తీర్మానించుకున్నారు. జెరుసలెంనగరంలో ఇప్పుడు కర్ఫ్యూలేదు.

ఇండియా సరిహద్దు యుద్ధం

1-వ పేజీ తరువాయి

యుద్ధం ప్రారంభమైంది. ఇంఫాల్‌నుంచి ఉఖ్రుల్ మీదుగా నాగా శ్రేణులలోకి వున్నరోడ్డు ఇప్పుడు ప్రాధాన్యంలోకి వచ్చింది. కొన్ని జపానుసేనలు చిన్ కొండలలోకి చొచ్చుకొనివచ్చి రోడ్డును చాలాచోట్ల ఛేదించినవి. ఈ శత్రుసేనలకు తరుమగొట్టడానికి మిత్రసేనలు ప్రయత్నిస్తున్నయి. టామూను పట్టుకులేకపోయారు. నోరేదరి జేరలేకపోయారు. టామూ రోడ్డును గూడా వశం చేసుకోలేకపోయారు. అక్కడ వాళ్లే ఆటలు సాగక నాగాకొండల్లోకి తయారయ్యారు ఇంఫాల్ మైదానంలోకివచ్చి ఇంఫాల్-కొహిమారోడ్డును వేదిద్దామని వారి సంకల్పము. జపాను వ్యూహం అర్ధచంద్రాకృతిగావుంది. అటుతిడ్డిమునుంచి ఇంఫాల్ నూ, అగ్నేయంనుంచిటామూను ఈశాన్యం నుంచి ఉఖ్రుల్‌ను వేరుకించుకోవాలని చూస్తున్నారు.

హిమాలిన్‌దగ్గర దాటాడు

దక్షిణదిక్కున మొదలుపెట్టి - చాలా కఠినమైన మార్గాన నాగాశ్రేణుల నుండి సేనలను తప్పించి జాగారుగాని భంగపడ్డారు. తాంగట్- హోమలిన్ ప్రాంతంలోకి శత్రువు చొచ్చుకురా ప్రయత్నించి ఆ ప్రాంతాల ఆరుచోట్ల నదిని దాటారు. ఎంత నష్టంవచ్చినా రానిమ్మనీ మొండిపట్టు దలతో పోరాడారు. హిమాలిన్ నుంచి కొహిమాకుఅకాశమార్గం 60 మైళ్లు. యిది చాలా దుర్గమప్రదేశం. అయినా గూడా తాంగట్ హిమాలిన్‌కు మధ్య ఉఖ్రుల్ వరకూవున్నరోడ్డు అనువైన రోడ్డు అవటంవల్ల ఈ మార్గాన్నే శత్రువు ఇంఫాల్‌ను పట్టుకొనవచ్చు. నాగాశ్రేణులలోని ఈ గ్రామం పైకి అందరి చూపులు మళ్లినయి. ఈ ప్రాంతంలో చాలా భీకరంగా పోరు జరుగుతోంది. ఒక్కరాత్రి ఒక పంజాబు దళంపై ఎనిమిదిసార్లు శత్రువులంఘించాడు. చాలా ధైర్యంగా వారెదిర్చారు. వాల్లుగోజులు ముట్టడిసాగింది చివరకు 200 మంది జపానువారు వీరస్వర్గమలంకరించారు. ఉఖ్రుల్ రంగంలో ఒక్క చోటనే శత్రువు కట్టుబడివుండలేదు. ఒక బ్రిటిషు సైనికోద్యోగి కొంతకాలం ఇక్కడ పోరి వెళ్లిగా ఇంఫాల్ చేరుకున్నాడు.

శత్రుబల సమీకరణ

ఇంఫాల్ రంగంలో విజృంభణకు తోడు టామూరంగంలో శత్రువు తన బలాన్ని సమీకరిస్తున్నాడు టామూ సర్వదర్గమైపోయింది. అందువల్ల మనకు ప్రాధాన్యంలేదు. ఇంఫాల్ మొదటి రోడ్డును ఛేదించాలని ప్రయత్నంకొని అది అసాధ్యంగా వుంది. ఇక్కడ ఒక సమయంలో శత్రుసేన రాగాహటున దాగి మిత్రసేనలు ఫిరంగులు కాల్చారు. శత్రువులు చాలానష్టం కలిగింది. మరొకదఫా శత్రువుదాడిచేశారు. గాని పంజాబీలు దాన్నిప్రతిఘటనం చేశారు. అప్పటినుంచి టామూరోడ్డుకు దక్షిణంగా శత్రువు ప్రశాంతంగావున్నాడు. టామూరోడ్డును ఛేదించటానికి ప్రబలయత్నాలు చెయ్యకపోలేదు. ఒకకొండ ఎక్కి కూర్చున్నాడు. కొండెక్కినా రహదారిని అడ్డలేకపోయాడు. ఈ రోడ్డుపక్కన మిత్రసేనలు పడగాపులుపడి రోడ్డును కాస్తున్నయి నాగాకొండలలో నుంచే గాక టామూను ఉత్తరాన్నుంచి గూడా ఇంఫాల్‌ను ముట్టడించాలని చూస్తున్నాడు.

కొహిమాకు దక్షిణంగా 28 మైళ్లల్లో

అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి మంకేకర్ గారి రిల్లా వ్రాస్తున్నారు:—

ఇంఫాల్‌కు వుత్తరాన మణిపూర్ రోడ్డుకు తూర్పున శత్రుబలసమీకరణ జాస్తి అవుతోంది. నిన్న రోడ్డును ఛేదించినచోటుకు ఉత్తరాన 30 మైళ్లల్లో మళ్లీ రోడ్డును దాటాడు. అంటే కొహిమాకు దక్షిణంగా 28 మైళ్లల్లో రోడ్డు దాటాడు. ఇంఫాల్‌కు ఈశాన్యంగ ఉఖ్రుల్ రోడ్డుప్రాంతాన శత్రుబలాలు పల్చబడటంతో నాగాశ్రేణులలో శత్రుబలాలు హెచ్చవుతున్నయి. తూర్పు కనుమలనుంచి ఫిరంగులు కాల్చుకుంటూ మణిపూర్‌కు వుత్తరంగా 31 మైళ్ల దూరాన ముప్పుతెచ్చి కూర్చున్నాడు.

ఉఖ్రుల్ రంగంలో చెప్పదగిన విశేషాలు లేవు. ఇంఫాల్‌కు అగ్నేయాన, దక్షిణాన టామూ, టిడ్డింరోడ్డులందు ఏమీ కుదాలిడి లేదు.

లాబాన్ రోడ్డుకు గండ్లు కొట్టలేకపోయారు.

లాబాన్ ప్రాంతంలో చైనా, అమెరికన్ సేనలు జపాను సేనలను ఓడించినవనీ, లాబాన్ రోడ్డును జపానుసేనలు ఛేదించలేకపోయినవనీ చుంకింగ్ రేడియో చెప్పినట్లు న్యూయార్కు వార్త ఒకటి చెబుతోంది.

రుమేనియాలో రష్యనుసేనలు

1 వ పేజీ తరువాయి

నైరృతిన వాన్‌స్లీడ్ కొలహారణం కోసం పోరాడుతున్నాడు. దక్షిణాన జుకావ్ లోవ్ వైపుకు దృష్టి మరలించాడు. ఆపట్నానికి 50 మైళ్లమారంలోకివచ్చాడు

ఒడెస్సాలో జర్మనుసేనాన్లు తిరుగుదాడులు చెయ్యాలని ఎంత జాగ్రత్త పడుతున్నా రష్యనుసేనలవేగాన్ని తగ్గించలేక అనేకనష్టాలకు గురిఅవుతున్నారు.

కిషినెల్, టెరాస్‌పోల్ పై దాడిప్రబలంగా సాగుతోంది. జర్మన్లుకూడా చాలా పట్టుదలతో నిరోధిస్తున్నారు. తాత్కార్ కనుమనుండా రష్యనులు ఆట్టే ముందుకు పోయినట్లు లేదు.

రష్యను విజయాలు

యూక్రేనురంగంలో ఏప్రిల్ రెండో తేదీన రష్యనుసేనలు రెండు మండల కేంద్రాలను పట్టుకున్నారు. నొవొసెలిట్సా మరికొన్ని జనావాసాలను వశంజేసుకున్నారు. కిషినెల్ మార్గంలో శత్రు తిరుగుదాడులు నెదిర్చి మరోమండల కేంద్రాన్ని, మరికొన్ని జనావాసాలను చేజిక్కించుకున్నారు టెరాస్‌పోల్ మార్గంలో పిర్యాసను పట్టుకున్నారు. ఒడెస్సా మార్గంలో 50 జనావాసాలను పట్టుకున్నారు.

మిగతారంగాల్లో స్థానిక పోరాటాలు సాగుతున్నాయి- ఏప్రిల్ 1 వ తేదీన 19 టాంకులు, 40 శత్రు విమానాలు నష్టమైనయి.

జర్మను ప్రకటన

బర్, డ్నిస్టర్ నదుల మధ్య రష్యను దాడులు తీవ్రత హెచ్చింది. జెర్జోల్ కాకు వైరృతిగ రష్యనులు టాంకులతోనూ, కాల్బలంతోనూ విజృంభించారు.

డిటిన్యూలు వ్రాసేలేఖల విషయమై నిర్బంధాలు

అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిలు 3:

డిటిన్యూలు వ్రాసేలేఖల విషయమై నిర్బంధాలు పెట్టూ ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఉత్తరవుల పట్ల అసమ్మతి తెలుపటకై యీసెనం అసెంబ్లీలో యం. ఏ. కాళ్వాగారొక అడ్జర్నమెంటు ప్రతిపాదన గావించిరి. డిటిన్యూల లేఖలు 20 పంక్తులకంటె ఎక్కువ యుండరాదను నిర్బంధంపట్ల ముఖ్యంగా వారు అసమ్మతి సూచించిరి.

అట్టి ఉత్తరవు లేవియును ఇండియా ప్రభుత్వం జారీచేయలేదనియు, యీ విషయమున ఇంగ్లాండులో అనుసరించబడుచున్న పద్ధతి ఇండియాలో అనుసరిస్తే డిటిన్యూల లేఖలు సంక్షిప్తపరుచుటకు వీలవ్వనియు కొన్ని సెలల క్రిందట కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ ప్రభుత్వాలకు సూచించినయుండెనని మాత్రం హోమశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ విస్లుహాహైగారు చెప్పిరి.

ఇండియాప్రభుత్వంయొక్క అట్టి సలహాను పంజాబుప్రభుత్వం అనుసరిస్తున్నదని సర్దారు మంగళసింగారు పలికిరి.

హోమశాఖ ఉద్యోగి తన సమాధానం యిచ్చినందున యీ అడ్జర్నమెంటు ప్రతిపాదన క్రమమైనదికాదని అధ్యక్షుడు నిర్ణయ మిచ్చెను. మరి రెండు అడ్జర్నమెంటు ప్రతిపాదనలనుకూడా స్పీకరు అంతకుపూర్వమే నిరాకరించెను.

వేలకు వేలు ఆడపిల్లలు

అమెరికానుంచి ఇండియాకు వచ్చారా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:

ఈ మధ్యనే అమెరికానుంచి వేలకువేల ఆడపిల్లలు వచ్చారన్నమాట నిజమేనా అని అసెంబ్లీలో ఇవాళ కె. ఎస్. గుప్తాగారు ప్రశ్నించారు.

లేదని ఖండాంతరశాఖ కార్యదర్శి అంటూనే కొంతసేపుంది, కొద్దిమంది నర్సులు, ఆగ్జిలియరీదళానికి చెందినవారు అమెరికా సేనల సహాయానికి వచ్చారన్నారు.

నవల్రాయి:—కొద్దిమంది అంటే?

కార్యదర్శి:—పెద్దదికాని సంఖ్యను కొద్దిది అంటారు. (నవ్వు)

అమెరికన్ వైమానికుల పొరపాటు చర్య

జూరిచ్, ఏప్రిల్ 1:

చీకటిలో కానరాక జర్మనీ అని భ్రమించి సరిహద్దులోని స్విట్జర్లాండు పట్టణంపై అమెరికన్ వైమానికులు 15,000 అడుగుల ఎత్తునుండి బాంబులు పడవేయగా 271 మంది జనం మరణించడం, దాదాపు 100 మంది గాయపడడం సంభవించింది. వందలకొలది కుటుంబాలు, ఇండ్లు నష్టమై పడివున్నవి. 80 విమానాలు దాడి జరిపినవని తెలుస్తున్నది.

ఈ వార్తనిని జూరిచ్‌నగరం అట్టుడికినట్లు ఉలికిపోయింది అమెరికా రాయబారి స్విట్జర్లాండు ప్రభుత్వాన్ని క్షమాపణ వేడుకున్నాడని తెలుస్తున్నది.

కాలక్షేపం

వి. సోమయ్యగారన్నారు. శ్రీ సోమయ్యగారన్నచూపుల్లో గంభీరమైన భావం గర్భితంగా వుంది.

* * *

మేధావినిధులు, న్యాయశాస్త్రప్రవీణులు ఎందరో అడ్వొకేటు జనరల్ పదవిని అలంకరించారు. ఇటీవలి వారిలో సర్ సి. పి. రామస్వామయ్యర్, యస్. శ్రీనివాసయ్యంగార్, టి. ఆర్, వెంకట్రామశాస్త్రి, సర్ అల్లాడి మొదలైనవారు ఒక్కొకరు తిమ్మిని బమ్మినీ, బమ్మిని చిమ్మినీ చేయగలఅసాధారణప్రజ్ఞులు అయితేఅడ్వొకేటు జనరల్‌పనిమాత్రాన్న మనస్సాక్షికి సచ్చినా, సచ్చిపోయినా, తనకు ధర్మమని తోచినా, అధర్మమనిపించినా ప్రభువుపక్షం వాదింపటమేనా? లేక తనకు న్యాయ్యేతరమైనదని తోచినప్పుడు ఏవిధమైన అభిప్రాయంగలదో రేయింబవళ్లు అంటరాని ప్రబోధించినప్పటికిని ప్రభుత్వంవారికి సంతోషిస్తుటమా? ఈ విషయంలో యస్. శ్రీనివాసయ్యంగారు జ్ఞప్తికి రావలెను.

* * *

శ్రీ రాజమన్నారుగారికి జరిగిన సమావేశ సత్కారంమీద అలా వుంచి, నాటి సభలలోపల రక్తిని విజ్ఞానవాసనల రేమిగాని, ఒక్కందుకుమాత్రం సభ నా మనస్సును చక్కగా సచ్చినది రామేశగారూ. సోమయ్యగారూ, రాజమన్నారుగారూ సభలో మాట్లాడిన ముగ్గురూ ముచ్చటగా తెలుగులోనే మాట్లాడారు తెలుగు పెట్టలు, ముచ్చంగా ఉన్నవి పదవుల్లో వుండేవారు యాస్సుంటే, తెలుగు సభల్లో తెలుగులోనే మాట్లాడటం ప్రశంగా పాటిస్తే ఎంత బాగుంటుంది అని నే నెప్పుడూ అనుకుంటూంటాను (ముండే) సూరేంద్ర కిందట మన తెలుగుసభలుంటే బెంగాలీభాషణలు అలాటి ముఖరితాలు వరిగిసుట్టు రోస్తుంది. బాగా పెరగబడివుండేవని కీ॥ శే॥ గిడుగు రామమూర్తిపంతులుగారు కాబోలు రాశారొప్పుడు. అలాంటి వంగధాన. ఒక్క తెలుగేమిటి, భారతదేశంలోని దాషలన్నిటికంటె అగ్రగణ్యమైన, ప్రపంచంలో పుండే ఉత్తమ సారస్వతాన్ని ఒనపు అంకితం చేసుకోగలిగింది.

* * *

మంగభాషకి కొన్నాళ్లు రాకమానికి వంగీయులు ఆదాంగోపాలానికి వారి మాతృభాష మీద వుండే అనుపమానమైన అభిమానమే కారణం. శరచ్చంద్రుడే కాదు, రవీంద్రనాథుడే కాదు, సామాన్యులు మొదలుకొని ఉన్నతోద్యోగులదాకా ప్రతి బెంగాలీవాడూ స్వభాషలోనే రాస్తాడు, స్వభాషలోనే మాట్లాడుతాడు, స్వభాషలోనే ఆలోచిస్తాడు అని వాళ్లకు నియమంగా పాటిస్తారు అంటేనే వ్యక్తిగత, దేశ, దేశాభిమానం బెంగాలీల్లో అంతగా శోభించటం.

* * *

అభిరుచిగల్గిన, విశ్వవిద్యాలయాలు అర్థించిన మన ఆంధ్రనాయకులు, ప్రసిద్ధ సాహిత్యప్రవక్తలు, భాషాలంపటులు, అన్యభాషలలో నాట్యరసానుభవసంస్కారం పొందినవారు. మన రాధాకృష్ణులూ, మన రామరింగన్నెట్టా, మన రామమూర్తులూ, మన వెంకటసుబ్బారావులూ చిరంజీవిస్థితమైన రసజ్ఞ ముఖరధారా లన్నిటినీ, అపూర్వమైన మన ప్రతిభావిశేషాలను యాపత్తూ, మాతృభాషలోనే ప్రకటించేట్లయితే మన తెలుగువాళ్ల రాష్ట్రభాషలన్నిటికీ చేలులంటిగా రాసుకుంటూ 'యద్భావం తద్భవతి' అన్నట్టు అన్నిటికీ నాదంపరికీ నాదాభిమానంతో పీట వారపటి పెట్టినవారు అభిరుచి పెంపుకు సంతోషం పలుకుంటూ మొన్నటి సభారాష్ట్రప్రదర్శనాన్ని చూస్తే ఇప్పుడిప్పుడే మన పెద్ద పెద్దల్లో మాతృభాషలో మమకారం పెట్టినవారు అని తెలియుమన్నది.

బంగారు ధర ఒడిదుడుకులు

రిజర్వు బ్యాంకుధర మార్చరాదు

బొంబాయి, ఏప్రిల్ 2:

బొంబాయి బంగారు వెండి ఎక్సుచేంజ్ కార్యదర్శి, స్టేటుకౌన్సిలులో ఆర్థికసభ్యుని ప్రకటనకు ప్రత్యుత్తరంగ యిట్లు ప్రకటించెను:—

"జపానుసేనలు ఇండియా సరిహద్దు దాటుటతో బంగారానికి గిరాకీ హెచ్చింది, కొనేవారిసంఖ్య హెచ్చింది. రిజర్వు బ్యాంకువారుధర పెంచకుండా తమకులం 71 చొ॥న అమ్మి, ప్రతిదినం ఆరేటుకే కొంత బంగారం సప్లయిచేస్తామని భరాసాయిచ్చినట్లే మార్కెటులో ధర విపరీతంగా పెరిగేది కాదు. తిరిగి మామూలుధరకు దిగేది. అట్లాచేయక, ఆర్థికకార్యదర్శి, యిదంతా తమనోట్లు చెలామణీ విరుగుడు విధానం, భగ్నం చేయడానికి ఎవరో తలపెట్టిన కుట్ర అనుకోడం, ఏదో శిక్షిస్తామని బెదరించడం తప్పు. బంగారు మార్కెటును చేయిదాటి పోనివ్వరాదు."

కన్యాశుల్కనాటకం

మద్రాసు, ఏప్రిల్ 3:—

శ్రీ అబ్బూరి రామకృష్ణరావుగారి దర్శకత్వంతో 'నటాళి' సభ్యులు నిన్న సాయంత్రం సెంట్ మేరీహాలులో శ్రీ కోరి వెంకట రామమూర్తిపంతులుగారి సమక్షంలో, 'కన్యాశుల్క' నాటకం ప్రదర్శించారు. చెన్నపట్టణంలో వుండే విద్యార్థులు ప్రముఖులు చాలామంది వచ్చి ప్రదర్శనం తిలకించారు. శ్రీ గురుజాడ అప్పారావుగారి నాటకాన్ని చాలాభాగం కుదించి, ఆధునికరంగస్థల పరికరాలతో ప్రయోగించటానికి ఈ సభవారు ప్రయత్నించారు. పూర్ణిమ, బలిజేపల్లి లక్ష్మీకాంతం, అబ్బూరి రామకృష్ణరావు, రంగస్వామి అయ్యంగార్లు వరుసగా మధురవాణి, అగ్నిహోత్రావధాన్లు, రామప్పంతులు, లుబ్ధావధానుల పాత్రలు ధరించారు.

10 గంటలకు నాటకం ముగిసింది.

కరువుభత్యాల వృద్ధి

మదరాసుప్రభుత్వం ఉత్తరువు

మదరాసు, ఏప్రిలు 3:—

జీవితవ్యయం పెరిగినందున మదరాసు ప్రభుత్వంవారు తమ ఉద్యోగులకు యిస్తున్న కరువుభత్యాలు 1944 మార్చి 1 వ తేదీనుండి వృద్ధిచేయుటకు నిశ్చయించిరి. ఇదివరకున్న పి. తరగతిప్రాంతం తీసివేసి, అన్నిప్రాంతాలలో వారికి యీమందు యీ దిసువరితి 'డియర్నెసు అలవెన్సు' యిస్తారు.

రూ 40 లోపు సెల జీతంగలవారికి రూ 10, రూ 40, నుండి 200 వరకు సెల జీతంగలవారికి రూ 13 చొ॥న అలవెన్సయిస్తారు. అదివరకు 40 లోపువారికి రూ 8½, రూ 125 లోపువారికి 11 యిస్తున్నారు.

మలేరియా నిరోధ విధానం

మదరాసు ప్రభుత్వంవారు ఈ రాష్ట్రంలో మలేరియా బాధ్యతనుకు కారణాలు తెలుసుకొని నివారించుటకు తగుచర్య తీసికొన సాలీనా 15 లక్షల ఖర్చుతో మూడేండ్లకు స్కీము నుంజూరు చేసిరి. అప్పుడే కొంత శిబ్బంది కొన్నిజిల్లాలలో పనిచేయుచున్నది

ప్రభుత్వ గ్రాంటులు

ఇరిగేషను పరిశోధన కార్యాలయం పూండీలో స్థాపించుటకు మదరాసు ప్రభుత్వంవారు రూ 75,000 గ్రాంటుచేసిరి.

మలబారు జిల్లాలో వ్యవసాయ పరిశోధన వ్యవసాయ వృద్ధిచేసి 71 ఎకరాలు కొని ఫారమునకు చెర్చుటకును రూ 1,47,100 ఖర్చును ప్రభుత్వంవారు మంజూరుచేసిరి.

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సభ్యులకు విజ్ఞప్తి

ఆంధ్రమహాసభ ప్రధాన క

నోటీసు

తూర్పుగోదావరిజిల్లా జడ్జిగారిచే

సి. ఎస్. 36 ఆఫ్ 1935 ఐ ఏ 120 ఆఫ్ 1944 నెంబరులో యొసంగిన ఉత్తరువు ననుసరించి, రాజమండ్రి, శ్రీ సత్యనారాయణ స్పిన్నింగు మిలు, మిల్లు ఆవరణలో 10-4-1944 ఉదయం 11 గంటలకు ప్రారంభించి, బహిరంగవేలములో కోర్టువారి అనుమతికి లోబడి, రిసీవరు అయిన రావు సాహెబు వి. బాపయ్యగారిచే అద్దె కివ్వబడును. 13-4-1944 నేటి నుండి గానీ దరిమిలా సౌకర్యమైనంత త్వరలో గానీ, మిల్లును స్వాధీనపరిచిన నాటినుండి ఒక సంవత్సరము వరకు అద్దె కివ్వబడును. పాట కొట్టివేసిన వెంటనే, పాట మొత్తములో పదవ వంతు రిసీవరుగారివద్ద డిపాజిటు చేసి, మిగతా సొమ్ము, కోర్టువారు అనుమతించిన ఆరువారములలోగా చెల్లించవలెను. ఆ విధముగా చెల్లించని యెడల అద్దె భరాయిరిసీవరుగారిచే దిద్దుపరచబడును. అద్దెదారు తాను లోగడ చెల్లించిన సొమ్మును కోల్పోవును. అద్దెకివ్వబడు మెషినరీయున్నూ, గెలుపొందిన పాటదారునకు విక్రయింపబడు విడిభాగములు, యితర స్టోరులన్నూ పాట పాడి దిలచుకొనువారు, మిల్లు ఆవరణలో 7-4-44 నుండి తనిఖీ చూచుకొనవచ్చును. వీరమాచనేని వెంకటకృష్ణయ్య అండ్ కంపెనీవారిచే యిన్‌స్టాలు చేయబడిన బాయిలరును ఉపయోగించుకొనుటలో వారికిని, అద్దె తీసుకున్నవారికిని, కుదరనియెడల, మిల్లుకు చెందిన బాయిలరును మరమ్మతుచేసి పనిచేయు స్థితిలో పెట్టుకొనుటకుగాను అవసరమయిన యెడల ఒక నెలకు మించకుండా కాలపరిమితిని అద్దెకాలమునకు హెచ్చింపు చేసికొనవచ్చును. గెలుపొందిన పాటదారుడు 25,000/- లకు సెక్యూరిటీ యివ్వవలెను. ఐ. ఏ. 120 ఆఫ్ 1944 లో కోర్టువారిచే విధింపబడిన నిబంధనలకు లోబడి మిల్లు అద్దె కివ్వబడును. సదరు పరతులు రిసీవరుగారి అడ్వకేటునుండిగాని, 7-4-44 నుండి మిల్లు ఆవరణలో గాని తెలిసికొనవచ్చును.

రాజమండ్రి 30-3-44 — రావుబహదూర్ ఏ. రామారావు, రిసీవరు తరపు అడ్వకేటు.

నోటీసు

కాకినాడ సబార్డినేటు జడ్జి కోర్టులో

O P No. 17 of 1944.

లేటు నున్న లక్ష్మీకాంతం యెస్టేటు సందర్భములో

పిటిషనరు:—మన్న పీరభద్రరావు, సా॥ తాళ్లరేవు.

రెస్పాండెంట్లు:—1 నున్న సుబ్బరాజు, 2 నున్న కృష్ణమూర్తి, సా॥ తాళ్లరేవు.

తాళ్లరేవు కాపుస్త్రీలు నున్న లక్ష్మీకాంతం తి 3-1-1944 గంటలకు తేదిని చనిపోయినందున ఆమెకు కలకత్తా నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్‌వారిచ్చిన నెం 187387 గు పాలసీతాలూకు రావలసిన సొమ్ము రు 10,000 లు పిటిషనరు రాబట్టుకొనుటకు సర్టిఫికెట్టు యివ్వవలసినదిగా దాఖలుచేసిన పిటిషను విచారణకు తి 10 ఏప్రియల్ 1944 గంటలకు తేదీ పగలు 11 గంటలకు వాయిదా అయివున్నది. సదరు తేదికి ఆక్షేపణలుగలవారు కోర్టులో ఖుద్దుగాని ప్లీడరుద్వారాగాని హాజరుఅయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను.

కాకినాడ 30-3-44 — చక్రా సూర్యనారాయణ, బి. ఏ. బి యల్., పిటిషనరు వకీలు.

రిపర్టోరియల్ షీట్ (ఆంగ్లము)

వెల రు. 0-4-0

హోలో మెయోపతి వైద్యశాస్త్రము

తెలుగున లేటెత్తెడుగు వ్రాయబడినది.

వెల రు 1-0-0

సూపర్‌లర్ సూత్రవైద్యము

1 వ భాగము పంచేంద్రియ లక్షణములు అన్ని వ్యాధులు విరిచివేయవచ్చును. వెల రు 1/-

రచయిత.—మల్యాల శ్రీ మాధవరావుగారు. బి ఏ., మద్రాసుప్రభుత్వ సంఘములు గల వ్యాధులు అమ్ముకొనుచున్నారు

హోలో మెయోపతి మెడికల్ హాల్, పిఠాపురము (మద్రాసుగోదావరి)

"లివరైన్"
పల్లెల కదువులో బల్లవాడు

సరుగుడుతోటల వేలములు

శ్రీ విజయనగరం యెస్టేటుతాలూకు సరుగుడుతోటలు ఈక్రింద కనుపర్చిన ప్రకారము అయామకాములలో ఆయా తేదీలలో బహిరంగముగా వేలము వేయబడును. వాయిదా 31-3-1945 తేదీవరకు. పాడదలచినవారు రు 1000/- ధరావత్తు చెల్లించి పాడవలెను. పాట ముగిసినవెంటనే సగముసొమ్ము చెల్లించవలెను. తక్కిన విషయములు విజయనగరము ఫారెస్టుఆఫీసునుండి తెలిసికొనవచ్చును.

తోట వివరం	విస్తీర్ణము	వేలముచేయు స్థలం	తేదీ
పూడిమడక 4 నెం. (ఎలమంచిలి తాలూకా)	48 యెకరములు	అనకాపల్లి రేంజి ఆఫీసు	10-4-44 నేటి మధ్యాహ్నం 3 గం॥
కోనాడ 5 నెం. (శ్రీకాకుళపట్నం తాలూకా)	60 యెకరములు	విజయనగరం కోటలో	12-4-44 నేటి మధ్యాహ్నం 3 గం॥

కె. యన్. అనంతరామన్, ఎ. సి. యస్, యెస్టేటు కార్యదర్శి.



భారతదేశంయొక్క వివిధ పారిశ్రామిక కేంద్రాలలోపుండి, అనేక లక్షల పెట్టుబడితో, అనేక వేలమంది పనివాళ్లన్నూ గలిగిన 32 పారిశ్రామిక, వ్యాపారసంస్థల కూడలియైన జె. కె. ఇండస్ట్రీసువారు తయారుచేసే అనేక వస్తువుల నాణ్యమునకు ఈ జె. కె. మార్కు చిహ్నముగా నున్నది. దీనిద్వారా మీ డబ్బుకు తగిన విలువయున్నూ, తృప్తియున్నూ, దీర్ఘోపయోగమున్నూ గ్యారంటీ చేయబడును.

మా వస్తువులు & మా వ్యాపారసేవ

నేత. పత్తి * హోయిజరీ * పూలు * గృహోపయోగమునకు, పరిశ్రమకూ నూనెలు, సబ్బులు * వనస్పతి, పంచదార మరియు ఇతర ఆహార వస్తువులు * ఎలక్ట్రికల్ పరికరాలు, ప్లాస్టిక్ * రబ్బరు వస్తువులు * ప్లయివుడ్ మరియు నిర్మాణపు రేకులబోర్డులు * స్ట్రాబోర్డు మరియు పల్పుబోర్డు * గాజు సామాను * అల్యూమినియం * ప్రొడ్యూసరు—గ్యాసు రచయితా * పైర్ల రిపేరింగు * డ్యాంకింగు, భీమా, పైనాన్సు. పైపులబడి * నార * ఇనుము * ఉక్కు *

జె. కె. ఇండస్ట్రీస్
కమేటా బువర్, కానూయ్.

JK 46—Telugu

డ్లిసిప్లినరీ చర్య

ఆంధ్రపత్రికా సంపాదకునకు.

అయ్యా,

యీనెల 23 వ తేదీ ఆంధ్రపత్రికలో ఆంధ్రమహాసభ స్థాయిసంఘము అనే శీర్షిక క్రింద గుంటూరులో చట్టి నరసింహాచార్యులుగారి అధ్యక్షతను ఆహ్వానసంఘము మొకటి ఏర్పడినట్లున్నూ, అందులో ఒక అధ్యక్షుడు, 5 గురు ఉపాధ్యక్షులు, యిద్దరు కార్యదర్శులు, 15 గురు సభ్యులు గల కార్యవర్గ మొకటి కూడుకున్నట్లును ఒక ఆర్భాటమైన తీర్మానం గావించుచు అందులో వివరభాగము అధ్యక్షులకు విరుద్ధముగా ప్రచారము సాగుచున్న శ్రీ చావలి నాగేశ్వరరావుగారి చర్యను తీవ్రముగా ఖండించుచు వారిపై తగు క్రమచర్యను తీసికొనవలెనని రాష్ట్ర ఆంధ్రమహాసభను కోరుచున్నారు అని కూడా ప్రకటించిరి.

గత ఫిబ్రవరినెలలో నేను ఆంధ్రదేశమున్నిచ్చిన సందర్భములో యీ గుంటూరు వారిలో కొందరు బళ్లారిమహాసభలో తమ ప్రయత్నములకు నేను అడ్డు తగిలినాననే క్రోధముతో బొంబాయిలో మేము పనులు చేసిన రాయలసీమనిధి పరిపాలనా విషయములో మాకు వ్యతిరేక ప్రచారము చేసినారని నిన్న యింకా చేయుచున్నారనిన్ని మిత్రులు చెప్పగా తెలిసినది. అందువల్ల ఆ అపఊహ పోగొంచుట అవసరమని మిత్రులు కోరిన మీద అందునుగురించి యథార్థములు చెప్పితిని. ఆ సందర్భములోనే బళ్లారి సభానంతరమున సర్ విజయూగారు బొంబాయి వచ్చి బళ్లారి సభాతీర్మానమునకు భిన్నముగా చేసిన ప్రసంగములే నేను వారినినుంచి చెప్పినదానికి కారణము.

బందరు ఆంధ్రోత్సవములలో నేను చెప్పిన విషయములు అచ్చపూర్వకముగానే ప్రచురించితిని. ప్రధాన కార్యదర్శి గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారే అధ్యక్షత వహించుచు నేను "సర్ విజయూగారిమీద విసిన విషయాలకు సర్ విజయూగారే సమాధానము చెప్పవలెను" అని సమాజసమక్షమున చెప్పిరి. ఇట్లుండ సర్ విజయూగారికిని నాకును సంబంధించిన విషయములలో ఇతరులు కెట్టి జోక్యముకలదో తెలియకున్నది

నేను ప్రచురించిన ఉపన్యాసములో సర్ విజయూగారు ఆంధ్రమహాసభను రాజకీయ విషయములలోనికి లాగుచున్నారనిన్ని ఇకపైనుండి యెప్పుడు ఆంధ్రమహాసభకు రాజకీయవిషయములతో ప్రసక్తిలేదనియు, అట్టి ప్రసక్తికి ఉండకూడదనియు చెప్పుటయే నా ఉపన్యాసముయొక్క ముఖ్య ఉద్దేశము ఇది నాయొక్క అభిప్రాయ మేగాక చాలామంది ఆంధ్రనాయకుల అభిప్రాయమై యున్నది. ఈ అభిప్రాయమును వ్యక్తపరచుట అధ్యక్షులమీద వ్యతిరేకప్రచారమనకొనుట విపరీతము.

ఇదికాకుండ అధ్యక్షులు ఏర్పర్చిన కార్యవర్గమును గురించిన్ని, ఇతర విషయములనుగురించి నన్ని యీ గుంటూరువారిలోవారు పత్రికలలో అధ్యక్షుల చర్యలను ఖండించలేదా? అటువంటివారు తమకు పదవులు లభింపగానే సర్. విజయూగారిని పొగడుట ప్రారంభించినారు. గుంటూరు సభల కిలుపునుగురించి సర్. విజయూగారు "గుంటూరు మిత్రులు అత్యంతదయతో చేసిన ఆహ్వానము అనేకవందనములతో అంగీకరించుచున్నాను." అని వ్రాసినందుకా వారి సంతోషపరచుటకై యిటువంటి తీర్మానములు గావించుట.

క్రమచర్యలు తీసికొనుట పూనితే ముందుగా ముందు ఈ గుంటూరు వారిమీదనే తీసికొనవలసివుండును.

చావలి నాగేశ్వరరావు, కార్యోద్గ సభ్యుడు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆలోచనల ప్రయత్నములు సంవత్సరమునుంచి జరుగుచున్నవి. రెండోన్నీళ్ళకాలువలు ఆలోచించి మీదట గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలు కలియు ప్రదేశములో, తంగిరాల దగ్గర జూలియేరు గట్టి 89 మైళ్ల కాలువ తీసి 29 వేల ఎకరాలు సాగుచేయవచ్చునని యు, 58 లక్షల రూపాయలు పట్టునని యు, ఎస్టిమేటు తయారుచేసిరి.

దీనివలన సుమారు నూరుగ్రామములకు పైగా సంబంధించిన (బంగోలు తాలూకా గ్రామములు ఎక్కువ) భూములు సాగు అగును. 330 చ-మైళ్ల ప్రదేశము సాగు అగును, యీ సాగు ప్రదేశము గరువులు ఇసుక నేలలు వగైరాలు అయినందున, అట్టి పెట్టి పైరులు అగు భూములు తక్కువ. మాగాణి పైరులు బాగుగా ఫలించునని ప్రభుత్వ భూతత్వశాస్త్రజ్ఞులుకూడా వ్రాసిరి. ఎండదిగుడు ప్రదేశములు పున్నందున భూమి అంతా మాగాణి కొలాలు. గ్రామములో పెట్టి మాగాణి రెండు పూటలు ఎక్కువలాభకరమనుచూ! ఈప్రదేశములోని గ్రామములు సగటుజనాభా 468 రు యీప్రదేశమునకు ఉత్తరమున యుండు బంగోలు బొప్పటి తాలూకాగ్రామములు సగటు జనాభా 24 వందలు. ఆప్రదేశముల పనులబట్టియే ఆటుల సంఖ్యా తారతమ్యము గలదు. ఇంకా యీ ప్రదేశములుంచి డేట్రాగ్రామములకు బెంగాలు వగైరా ప్రదేశములకు కూలికి వెళ్లుచుచు అటునే స్థిరపడుచున్నవారు పేలకొలదిగనుంటి గలరు. తిండిలేకను ఇతర ప్రదేశములకు వల్లనవచ్చుటచేతను వ్యాధుల సంఖ్యకూడా చాలా అధికము. కేవలము వర్షాధారముమీద యీప్రదేశము ఆధారపడుచు క్షామములకు ఘట్టిలినిల్లు. యీపరిస్థితులన్నిటిని ప్రభుత్వ మంగీకరించినవే. నూటికి అరరూపాయలు వడ్డీ గిట్టుబాటగునా యనుప్రశ్న యిచ్చట ఆలోచించదగినది కాదు ఎన్నటికి రైతులు ప్రభుత్వమువారికి నష్టపరచరు 1 కి 9-0-0 ల నీటితీరువాకము 50 రూపాయలు నజరానాకును ఒప్పుకున్నారు అందువలన గవర్నమెంటుకు ఆరురూపాయలు వడ్డీ గిట్టుబాటగును రైతుబాగుపడుటగాన యితరవిధముగాని పన్నులు కొన్ని లక్షలు గవర్నమెంటుకు వచ్చును. ఫ్లడ్ లిస్టు మేటు 1940 లో తగూరయి ప్రభుత్వ మెరుగుపన్నుచున్నది గనక నంటనే ఆచరణలో పెట్టి ఈసంవత్సరమే ప్రాజెక్టు నిర్మాణము ప్రారంభించగోరుచున్నాము. యీప్రాజెక్టు వలన అర్థాకలితో తిండిలేక అనేకవిధములైన బాధలకు లోనై కృశించుచున్న లక్షలమంది యీ ప్రదేశప్రజలకు పైగా కడుపునిండా తిండి లభించుటయేగాక యింకా యితరప్రదేశము ప్రజలకు తిండి పెట్టగలదు. ప్రస్తుత ప్రభుత్వాధికారులు ఇది ఒక ముఖ్యమైన స్కీముగా తీసుకోవలసినది యింగువలనించి ప్రజలు ఎంతగానో చూచుచున్నారు దృష్టిలో ఉంచుకోదగిన విషయమని ప్రభుత్వమును ప్రజలను కోరుచున్నాము.

నాగినేని వెంకయ్య, ఆంధ్రప్రజాశక్తి సంపాదకులు

బెజవాడలో వంటచెరకు ఇబ్బంది

బెజవాడ 1944 జనవరినుండి వంటచెరకు ధరలు విపరీతముగా పెరుగుతూవచ్చాయి. జనవరిలో మణుగు 0-5-0 అమ్మిన పుల్ల, మార్చి 15 నాటికి 0-10-0 వరకు అవగా ఇప్పుడు 55-0-0 వరకు అమ్మబడింది దీనిలో ఎక్కువభాగం ఫిబ్రవరి 15 నుండి పెరిగింది. కారణం ఫిబ్రవరి 10 వ తారీఖు నుండి పైగ్రామాలనుండి రావలసినవి రావటం ఆగిపోయినవి. రైల్వేవారు వాగన్లు యివ్వలేదు. బెజవాడకు ప్రతిసంవత్సరం కావలసిన సుమారు 50000 టన్నులు అక్కడనుండే వస్తుండేది. రెండోకారణం- ఫ్యాక్టరీలకు పొగాకుబారన్లకు బొగ్గు సప్లయి లేకపోవుటవల్ల వానికిగూడ వంటచెరకు వాడుటవల్ల గిరాకి హెచ్చింది. ఇవన్నున్నూ పాలకులకు అడితీలనీ, ఏగిరకైనా కొనేవారు. అందువలన ధరలు యీ నాటికి విపరీతంగా పెరిగాయి.

యీలోగా గవర్నమెంటు ఏంచేసింది? ధరలు పెరుగుతుంటే, ఆహారకమిటీ ధరలు కంట్రోలు చేయవలసినదిగా కోరినా చేసేటప్పుడు మాత్రం కూర్చున్నది. చివరకు యీ నెలలో పట్టణానికి 10, 15 మైళ్లలోనున్న అడవులనుండి బండ్లద్వారా వంటచెరకు రసీదు 30-0-0 గిట్టుబాటుకు కొని అమ్ముచున్నప్పుడు మణుగుధర 0 4-0 కు కంట్రోలు చేసింది. యీ ధరకు ఏ వర్తకుడూ అమ్మలేదు. ఎందుకనగా అతనికి గిట్టుబాటే 0-5-3 వరకు వుంటుంది.

అలాంటప్పుడు 0-4-0 కు అమ్మితే నష్టం వస్తుంది గనక వున్న సరుకంతా అమ్మారు ఇంకా కొంత దాచిపెట్టబడివున్నది కొని యికొని అమ్ముటకు ఎవరూ ముందుకు రావటంలేదు. పోనీ గవర్నమెంటు 0-3-6 కో లేక 0-3-9 కో గిట్టుబాటయే పట్లు సరుకు సప్లయిచేయించితే, వర్తకులు ఎందుకు అమ్మరు? కనుక ప్రభుత్వం ఏర్పాట్లను చేయకుండా ఇంత అన్యాయంగా ధర నిర్ణయించుటం, తాత్కాలికంగా మణుగు 0-4-0 కు గిట్టిందని ప్రజలు సంతోషించినా, యిప్పుడు అసలు దొరకక అవస్థపడుతున్నారు.

ఈనాడు సరుకు దగ్గరవున్న అడవులనుండి దొరుకుతుంది. అయితే గిట్టుబాటుధర 0-5-6 వరకూ వుంటుంది. ఆరేటుకు అమ్మవచ్చునని ప్రభుత్వం చెప్పేవరకు, ఎవరూ కొనరు, అమ్మరుగూడాను అయితే మధ్యప్రజలు నలుగుతారు.

కనుక ప్రభుత్వం వెంటనే చేయవలసినదేమంటే,

1. కంట్రోలుధరేమణుగు 0-5-6కు తాత్కాలికంగా పెంచుట (దీనివలన ద్దరి అడవులనుండి బండ్లద్వారా సప్లయి అవుతుంది.)

2 సైజాం రైల్వేతోను, గవర్నమెంటుతోను సంప్రతించి వాగన్లు సప్లయిచేయించుట.

3. తర్వాత ధరను మరల 0-4-0 కు తగ్గించుట.

4 పట్టణానికి సంవత్సరానికి కావలసిన 50000 టన్నులు వస్తుందని నమ్మకం కుదిరాక, రేషనింగు అమలుపరచుట

5. ఫ్యాక్టరీలకు, బారన్లకు పేరెత్తకుండా ఏర్పాటుచుట.

ప్రభుత్వం పైన పంటారీ అమలుపరచి, బెజవాడ ప్రజలను రక్షించాలని కోరిక.

టి. వెంకటేశ్వరరావు.

ప్రదేశములుంచి డేట్రాగ్రామములకు బెంగాలు వగైరా ప్రదేశములకు కూలికి వెళ్లుచుచు అటునే స్థిరపడుచున్నవారు పేలకొలదిగనుంటి గలరు. తిండిలేకను ఇతర ప్రదేశములకు వల్లనవచ్చుటచేతను వ్యాధుల సంఖ్యకూడా చాలా అధికము. కేవలము వర్షాధారముమీద యీప్రదేశము ఆధారపడుచు క్షామములకు ఘట్టిలినిల్లు. యీపరిస్థితులన్నిటిని ప్రభుత్వ మంగీకరించినవే. నూటికి అరరూపాయలు వడ్డీ గిట్టుబాటగునా యనుప్రశ్న యిచ్చట ఆలోచించదగినది కాదు ఎన్నటికి రైతులు ప్రభుత్వమువారికి నష్టపరచరు 1 కి 9-0-0 ల నీటితీరువాకము 50 రూపాయలు నజరానాకును ఒప్పుకున్నారు అందువలన గవర్నమెంటుకు ఆరురూపాయలు వడ్డీ గిట్టుబాటగును రైతుబాగుపడుటగాన యితరవిధముగాని పన్నులు కొన్ని లక్షలు గవర్నమెంటుకు వచ్చును. ఫ్లడ్ లిస్టు మేటు 1940 లో తగూరయి ప్రభుత్వ మెరుగుపన్నుచున్నది గనక నంటనే ఆచరణలో పెట్టి ఈసంవత్సరమే ప్రాజెక్టు నిర్మాణము ప్రారంభించగోరుచున్నాము. యీప్రాజెక్టు వలన అర్థాకలితో తిండిలేక అనేకవిధములైన బాధలకు లోనై కృశించుచున్న లక్షలమంది యీ ప్రదేశప్రజలకు పైగా కడుపునిండా తిండి లభించుటయేగాక యింకా యితరప్రదేశము ప్రజలకు తిండి పెట్టగలదు. ప్రస్తుత ప్రభుత్వాధికారులు ఇది ఒక ముఖ్యమైన స్కీముగా తీసుకోవలసినది యింగువలనించి ప్రజలు ఎంతగానో చూచుచున్నారు దృష్టిలో ఉంచుకోదగిన విషయమని ప్రభుత్వమును ప్రజలను కోరుచున్నాము.

నాగినేని వెంకయ్య, ఆంధ్రప్రజాశక్తి సంపాదకులు

రాజంపేటసంఘటనం కేంద్ర అసెంబ్లీలో చర్చ

కడపజిల్లా మేజస్ట్రేటుగారి ప్రకటన

కడప, ఏప్రిలు 3.

శ్రీ యస్. కే. గుప్తాగారు అసెంబ్లీలో రాజంపేటలో జరిగిన సంఘటనమును గూర్చి అడ్జర్నమెంటు మోషన్‌ను ప్రతిపాదించుటకు, చర్చించుటకు ప్రయత్నించిన సందర్భములో, కడపజిల్లా మేజస్ట్రేటుగారైన శ్రీ యస్. కె. కెట్టార్, ఐ సి ఎస్ గారు ఒక ప్రకటన గావించుచూ, జిల్లా పోలీసింగ్ ఆర్డరు ప్రకారము యే సంఘము కాని లేక ఏ వ్యక్తిగాని చిందుఆటను ఆడించుటకుగాని లేక చిందువాద్యమును వాయించుకొనుటకుగాని సంకల్పించినచో అట్టి సంఘముకాని లేక అట్టి వ్యక్తిగాని ఒక నెలయందుగా జిల్లాపోలీసు సూపరింటెండెంటు గారికిగాని లేక స్థానిక పోలీసు అధికారులకుగాని తెలియచేయవలెననియు, అప్పుడు పోలీసు అధికారులు ఆ విషయమునుగూర్చి ఆయా సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారికి తెలియపరచి వారి అనుమతిపై పోలీసుచట్టము 30 సెక్షను క్రింద కొన్ని షరతులపై లైసెన్సు ఒసగబడునని యు, మాలవారు నివసించు ప్రదేశమునకు గాని లేక మాలవారిపీఠికిగాని 25 గజములోపల చిందుఆటగాని లేక చిందువాద్యము కాని ఆడకూడదనియు వాయించకూడదనియు ఈ రాజంపేట సంఘటనము సందర్భములో కాపువారు వారిబండిమనుష్యులు ఎవ్వరికి చిందువాద్యమును వాయించి మాలసంఘమువారి కోపమును పురికొల్పినందున ఈసంఘటనము జరిగినదనియు ఆ స్థానిక గ్రామ మేజస్ట్రేటు స్థానిక పోలీసు అధికారుల సంగమ్మజాతర సందర్భములో ఇటువంటి సంగతులు నాటకములు, చిందువాద్యములు జరుపుట తటస్థించునని సకాలములో గ్రహించి కనుచర్యను తీసుకొనవలసినదనియు; మాల సంఘమువారి సాంఘిక నీతికి చిందు వాద్యము వ్యతిరేకమైన చర్యయైనందున—వారి పరిసియన్ పాఠశాలలో ఉండిన మాల విద్యార్థులు ఈ సంఘటన సందర్భములో ఆక్షేపించినందున - ఈ సంఘటనము జరిగినదనియు కడపజిల్లా మేజస్ట్రేటుగారు తెలిపి —

మద్రాసు విశ్వవిద్యాలయ ప్రాచ్యాంధ్ర బిరుద పరీక్షలు

మార్చి 30 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురించిన "మద్రాసు యూనివర్సిటీ తెలుగు పరీక్షలు" అను శీర్షికలోని విషయములు జాగ్రత్తగా చూచి చదివినాను. ఈ సంవత్సరమున, నొక్క యింటర్మీడియేట పరీక్షలకేగాక, మిగతా కక్ష్యలలోని పరీక్షలకు కూడ పరతిలేల్లిక్రేమ చూపినదనియే చెప్పవచ్చును. అందులో, ముఖ్యముగా ప్రాచ్యాంధ్రబిరుద పరీక్షలకు 7 వ తెలుగు ప్రశ్నపత్రపరీక్షలలోని తెలుగుప్రశ్నపత్రాలు కూడ మిక్కిలి యాశ్చర్యమును కలిగించినవి. విద్యార్థిబృందమున కొకవిధమైన నిరుత్సాహము, మనస్తాపము కలుగుచున్నది

7-B. తెలుగు ప్రిలిమినరీ పరీక్షలలో గాలుగు ప్రశ్నపత్రము లున్నవి వాటిలో మొదటిప్రశ్నపత్రము సాహిత్యమునకు సంబంధించినది. ఈ ప్రశ్నపత్రములలో మొదటిప్రశ్నలో ("a) పేరిందోరము—వారిజాతోపమరంగకావ్యము. పిట్టకథాత్మకమైన విశేషములను బ్రదర్శించునని యున్నదనుప్రశ్నకు సరియైన యుత్తరములు నిచ్చువారు చాలా తక్కువ పండితులు, కవిత్వకళా పరులు, వ్యాసకర్తలు మొదలగు భాషాపరిజ్ఞానము చెందినవారే, తగు కూలుపడుచుండగా, భాషాపరిజ్ఞానాభిలాషులగు మా బోటివిద్యార్థుల కెట్టి ధైర్యమను నాశే మిగుమిక్కిలి, వివిధ పాఠకోపయోగములను నేతర్గించి కర్తలు చేర్చిన గ్రంథనామముల యాదిత్యములను గాని, కుర్రవారిక్కియిశేషములనుగాని, మా బోటివారికి, విమర్శించుట యన నెట్టిదని? అనే ప్రశ్నలో, మరియొక విభాగమున "గండమనేదులను నాటక లక్షణములను నిచ్చి యమ్మల స్థాపనీయాంశుల గాని • చెను. ఈ నాటకలక్షణములుగాని తత్పరిభాషలుగాని, మీరు నాకుపోనిన గ్రంథములలో చెప్పటనైన గానరావు.

పైవిధంగల ప్రశ్నల నిచ్చుటంతేగాక, విద్యార్థులను గ్రమింపజేయుటయేగాక, గుడ్డిశిష్యులవలె పత్రికల నిచ్చియుండుటయు విదితమగుచున్నది. కావున విశ్వవిద్యాలయమువారు తీసివేయవలసిన ప్రశ్నలు కొంతవరకైనను శ్రద్ధవహించి తమకీర్తి విద్యార్థులయెడ నభిమానము మరుగుగాకయని నమ్ముచున్నాను.

ఒక విద్యార్థి.

సోదరభావం: మధ్య ప్రాచ్యంనుంచీ వచ్చిన ఒక వార్త ఇలా తెలుపుతున్నది: చాలా ముందుకువచ్చి పనిచేస్తూవున్న సుప్రసిద్ధ దక్షిణ ఆఫ్రికా సినీమా ఫోటోగ్రాఫరు సెంట్‌జాన్ కోల్మాను, ఒకసోల్జరు, బాగా గాయపడి తిన్నగా నిల్చబడలేకుండావున్న ఒక అతనిని ఊతయిచ్చి తోసుకొని వస్తూవుండటం చూశాడు. కోల్మాను ఆ యిద్దరినీ ఫోటోతీయ్యడానికి సిద్ధమయినాడు. సోల్జరు "మిత్రమా ఒక్క క్షణం, నాస్నేహితుడికి కాస్త చెయ్యి ఊతయివ్వు, యింతలో నేను కొన్ని కష్టుల టీ పట్టుకువస్తాను" అన్నాడు. టీ చేతిలో పట్టుకొని వారు ఫోటోకు సిద్ధమయినారు.

మనుష్యులయొక్క ధైర్యసాహసాలు అధికంగా అవసరమయిన పరిస్థితులు ఏర్పడ్డ ప్రతి యుద్ధసంగమంలోనూ, సంయుక్తరాజ్యాల సైనికులకు టీ కలిగిస్తూవున్న ఆశ్చర్యకరమైన ఉపయోగాన్ని గురించిన నిజకథలు తెలుస్తున్నవి. శాంతి సమయంలో వలెనే, యుద్ధసమయంలోకూడా టీ నిరపాయకరము, ఉపయోగకరమయిన ఉత్తేజకము అని దాని సాటిలేని కీర్తి బుజబుజ అవుతున్నది.

ఉత్తిడిగా ఉన్న సమయాలలో
త్రాగండి ఇండియా టీ
ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది IK 218

ఇండియన్ తేయాకులలో
శ్రేష్ఠమైనది
LIPTON'S
ఉత్తేజకరమైనది
నేడదీర్చును
LIPTONS WHITE LABEL TEA
జా కూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్
LTK 518

నాణ్యమే యెప్పుడు గణింపదగినది
టోష్ టీ
A. TOSH & SONS CALCUTTA

పేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0

మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునను యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క పరిపూర్ణతి తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాపీరైటుండు రు 6/- మాత్రమే పంపి రైలు స్టేషను తెలుపుడు! భక్తులు భక్తిగల పుస్తకము పొందుడు. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి

అనుభవవైద్యమోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంగ్లీషు వైద్యవిధానము, అనుభవ చికిత్సలు లేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము చదువుచున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు, స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది కోసుకు ఔషధమియ్యవచ్చును. ఇట్లాంటి హోమియోపతివైద్యశాస్త్రాలవారి పాఠ్యగ్రంథము దీనివలన రు 4/- కొలదిప్రతులుమాత్ర మేగలవు. N. B. కాగితమునకు తెరుగుటకే యుద్ధారతకు తగ్గ సుద్రి.చుబడవు.
మోహోపతి మెడికల్ హాల్, పిఠాపురం తాలూకా, విశాఖపట్నం జిల్లా

నాన్‌కో
రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.
మీ పైర్లు, కౌన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్‌వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకోండి.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 3:—

పీరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్టు గిడ్డంగులు) క్రొత్తరకం పెషిపవ్సు డిలీ ఆఫీసువెం 72-0 0: 74-0 0 వేరుపెనగలు: (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి చెక్కు కం స్టాకులేదు ఎక్సు పెల్లర్ పేర్స్‌టాల్సుతో వవ 172 0-0 173-0-0 కొబ్బరికాయలు 38 పౌనుండ్సు 1 కి 18-12-9: కొబ్బరికాయలు (ఏలోపు కం)1100 కి 130-0-0. 150-0-0: కొండరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 1 వ రకం 207 0-0

పక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3. ఎంగారు, వెండి: వవరము 1-కి (దోకుదర) రు 51-12-0: వవరము 1 కి (చిల్లరధర) 51-14-0 పెట్లా బంగారు తులం 74-8-0: గోల్డు మూవు తులం 1 కి 74-0-0: నీమువెండి తులము 100 (రెడి) 136-0-0: తులంవెండి 1 కి 1-6 0. స్వదేశీ మిల్లునూలు: మదురమిల్లునూలు 20' నెం. (10 పౌ॥ం కట్ట) బూడిదెరంగు 14-10-0 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు స్టాకులేదు 60 నెం. II(5 పౌనులు) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం (5 పౌనులు) 29-14-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంటోడియా (10 పౌ॥ కట్ట) 14-2-0 40 నెం కాటుదేను(10పౌ॥) 22-0-0: 60 నెం పయపీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్ గౌరి (11 వ రకం పౌ॥ 5 కట్ట) స్టాకులేదు 60 నెం. అళగప్ప కాచిన్ (5 పౌను) 20 0-0 30 నెం పయపీరు (5 పౌనులు) స్టాకులేదు 30 నెం యితరరకాలు (5 పౌనులకట్ట) 29-2-0: 100 నెం పయపీరు స్టాకులేదు. దీనికి యితర రకాలు స్టాకులేదు.

బొంబాయి ధరలు

బొంబాయి, ఏప్రిల్ 3.—

వరిలా ప్రత్తి	నేటిమధ్యాహ్న
మే	432-12
జూలై	441-12
సెప్టెంబరు	446 0
పింది హోజరు	135-12
..పెటిల్మెంటుబటువాడా	132-12
ఎగారు హోజరు	73-14
.పెటిల్మెంటుబటువాడా	73 14
పరవము	51-0

ఐ.సి.ఎస్. ఉద్యోగి కేసు

మంగళూరు సబ్ డివిజనలు మేజస్ట్రేటు సాక్ష్యం

రాజమహేంద్రవరము, మార్చి 31:—

శ్రీ టి. యస్. స్వామినాథన్, ఐ.సి.యస్. శ్రీ కె. అచ్యుతరామయ్యగార్ల మీద లేబడిన క్రిమినలు కేసులో ప్రాసిక్యూషన్ పక్షమున యిద్దరు సాక్షులను నేడు స్పెషలు మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రామయ్యగారు విచారించిరి.

మంగుళూరు సబుడివిజనలు మేజస్ట్రేటు శ్రీ పండిత మాధవరావు సంతులుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 111 వ సాక్షిగా విచారించిరి. తాము 1939 జూలై నెలలో 16 దినములు రాజమండ్రి సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగా నుంటి మనియు, శ్రీ యస్. కోటేశ్వరరావు నాయుడుగారి వద్దనుండి చార్జి తీసికొంటిమనియు, శ్రీ టి. యస్. స్వామినాథన్ గారికి చార్జి అప్పగించితిమనియు, శ్రీ కోటేశ్వరరావు నాయుడుగారు తమకు అప్పగించిన సమస్త వస్తువులను శ్రీ స్వామినాథన్ గారికి అప్పగించితిమనియు, తమకు కోటేశ్వరరావు నాయుడుగారు జరిమానా రసీదు పుస్తకమును అప్పగించియుండినచో తాముకూడా ఆ రసీదు బుక్కును స్వామినాథన్ గారికి యిచ్చియే యుందుమనియు సాక్షి చెప్పెను.

రెండవముద్దాయి క్రాసుపరీక్ష చేయగా 51 వ ఫారమతో పోలీసువారు అప్పులను తీసికొనివచ్చినప్పుడు మోరాట గుమాస్తా నాటిని తనిఖీచేయుననియు, అప్పులు రిజిష్టరులో వ్రాయుననియు, తరువాత సంతకము మిత్తము తమ ఎదుట రిజిష్టరును పెట్టుననియు సాక్షి చెప్పెను. విలువగల అప్పులను పైజరీకి పంపుటకు వీలులేనప్పుడు తమవద్ద కాని, హెడ్డు గుమాస్తా వారవద్ద కాని దాచెదరని సాక్షి చెప్పెను.

ప్రాసిక్యూషన్ పక్షమున 112 వ సాక్షిగా అంజావూరుజిల్లాలో డిప్యూటి కలక్టరుగా పనిచేయుచున్న శ్రీ సి. యల్. యన్. శాస్త్రిగారిని పరీక్షించిరి. తాము 1941 సంవత్సరములో 1942 లో మార్చివరకు రామచంద్రపురం తాలూకా ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగా నుంటిమనియు, అప్పుడు స్వామినాథన్ గారు సబుకలక్టరనియు, అచ్యుతరామయ్యగారు మేజస్ట్రేరియల్ గుమాస్తామనియు సాక్షి చెప్పెను. జిల్లా మేజస్ట్రేటు నుండికాని, రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటువద్దనుండి కాని తమకోర్టుకు ట్రాన్సఫర్ చేయబడిన కేసులను నాల్గవ నెంబరు రిజిష్టరులో ఎక్కించుకొనియు, చెల్లూరుకాపు గుర్తులను పెద్దన్న, చిన్నం సుబ్బరాజు గార్లు ముద్దాయిలుగానున్న 1941 సం. సి. నెంబరు 23 కేసు తమకోర్టుకు పంపబడలేదనియు సాక్షి చెప్పెను.

ఒకటవ ముద్దాయి వకీలు క్రాసుపరీక్ష చేయగా సర్కిలు ఇనస్పెక్టరు శ్రీ యస్. కామేశ్వరరావు నాయుడుగారి మీద శ్రీ మన్నెపల్లి సూర్యనారాయణ, బంటుపల్లి వీరన్నగార్లు దాఖలుచేసిన క్రిమినలు కేసు తమ ఘయిలుకు ట్రాన్సఫర్ చేయబడినదనియు, 1942 జనవరి 5 వ తేదీన యీ కేసురికార్డులు తమ కోర్టుకు వచ్చెననియు, జనవరి 15 వ తేదీకి వాయిదా వేసితి మనియు, కేసులను తాము విచారించలేదనియు, రిజిష్టరులో ముద్దాయి కనిపించినా, లేదా అనడి కాలములో ఏమియు వ్రాయబడ లేదనియు, మార్చిలో తమకు బదిలీ అయి వెళ్లితి మనియు, డాకట్టుమీద 3-1-42 తేదీ ఎంట్రీ తప్ప తదితర ఎంట్రీలు కావనియు, తరువాత తమకు బదిలీ అయి వెళ్లిపోతి మనియు సాక్షి చెప్పెను.

రెండవముద్దాయి క్రాసుపరీక్ష చేయగా పరిక్షలు ఇనస్పెక్టరు కామేశ్వరరావుగారి మీద లేబడిన కేసులను రెండవక్లాసు మేజస్ట్రేటు ఎవరయినను విచారించవచ్చుననియు, పిన్యాబోర్డు మెంబరు ఇంక్వయిరీసందర్భమున పదురుపర్తి బ్రహ్మానుగాని, తదితరులనుగాని పంపమని తిమ్మ ఎవరును కోరలేదనియు, ఇంక్వయిరీ జరుగుచున్న రోజులలో తాము రాజమండ్రి వచ్చి, కొద్దిగంటలు వుండి సబుకలక్టరుగారిని చూచి వెళ్లిపోతి మనియు సాక్షి చెప్పెను.

ఈ సాక్షి క్రాసుపరీక్ష ముగిసిన తర్వాత నేటికి విచారణ ముగిసెను. (స్వ. వి.)

మదరాసు, ఏప్రిల్ 3:

మదరాసు తాలూకాఫీసునందు స్టాంపులుపోయిన సందర్భమున 1 వ తేదీన వైకృష్ణమూర్తిగారు (స్టాంపులెంపరు) అరెస్టు చేయబడెను.

వి. వి. గిరిగారు

వి. వి. గిరిగారు మరికొన్ని వారాలు పెరోలుపై విడుదలయి యుండుటకు ప్రభుత్వం వారంగీకరించిరి.

ఎం. కాంతిరాజుగారు జిల్లా వ్యవసాయ శాఖోద్యోగి మార్చి 23 నుండి 1 నెల 8 రోజులు సెలవొసంగబడిరి.

ప్రభుత్వ మళయాళపత్రిక

మదరాసు ప్రభుత్వంవారు యుద్ధప్రచారంకొరకై కాలికటలో పారశక్తిమన మళయాళ దినపత్రికను స్థాపింప నిశ్చయించిరని తెలియుచున్నది.

శ్రీ॥ శ్రీ॥ ఎ. రంగస్వామి అయ్యంగారు

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు చిత్రపటావిష్కరణ మొప్పుట

మదరాసు, ఏప్రిల్ 3:—

లక్ష్మీపురం యువజన సంఘమునకు సి. ఆర్. శ్రీనివాసనుగారు, స్వదేశమిత్రుల సంవాదకులు దానంచేసిన ఎ. రంగస్వామి అయ్యంగారి చిత్రపటమును గౌ॥ వి. శ్రీనివాసశాస్త్రిగారు నిన్న సాయంకాలం బహిర్గత మొనరించిరి. సర్ అల్లాడి కృష్ణస్వామయ్యగారు అధ్యక్షతవహించిరి. సి. ఆర్. శ్రీనివాసనుగారు రుపన్యాసించుచు రంగస్వామయ్యంగారు నిరాడంబరులనూ, ఆత్మోత్కర్షత యెరుంగని దేశాభిమానులనూ, రాజనీతిజ్ఞులనీ చెప్పిరి. రాజకీయరంగమున ప్రధానపాత్ర వహింపగల్గియు ప్రక్కగనుండి సంతృప్తి చెందిరనిరి.

సర్- అల్లాడిగారు ప్రసంగించుచు, శ్రీ॥ శ్రీ॥ రంగస్వామయ్యంగారు, పరిపాలనా వ్యవహారములు ఆర్థికవ్యవహారములు బాగా యెరింగి కాంగ్రెసునకు సలహాదారుగ నుండిరనిరి.

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు పటమును తెరచుచు, తాము రంగస్వామయ్యంగారు ప్రజావ్యవహారములందు కలిసి పని ప్రారంభించినను త్వరలోనే తమ మార్గాలు చీలి ప్రతిపక్షులమైతి మనిరి. అయినను వ్యక్తిగతి స్నేహం చెడలే దనిరి.

రంగస్వామయ్యంగారు హింసాసంపాదనలుగ నున్నప్పుడు ఇండియాలో అందరి దృష్టి నాకర్షించి రనియు, రాజకీయార్థిక సమస్యలు వచ్చినప్పుడు అందరున వారివంక చూసేవారు. వారు సంతృప్తికరమగు పరిష్కారం సూచించేవారు. రౌండు టేబిలుసభలో వారు గాంధిగారి రాజకీయ కార్యదర్శిగ నుండిరి. అచటి వ్యవహారములు అతనికిగూడా నచ్చలేదు. గాంధిగారి కార్యదర్శి అన్నమాటేగాని, గాంధిమహాత్ముని మనసులో ఏముందో నా కెంత తెలుసునో తనకూ అంతే తెలుసునని అయ్యంగారొకసారి తెలిపిరి. అచటి వాతావరణంలో గాంధిమహాత్మునికే చికాకుగా నుండెను. శక్తిసామర్థ్యములు, తెలివితేటలు, దేశాభిమానం పూర్తిగ నున్నవారికిగూడ ఆ లండనుసభలో అనాటి పరిస్థితులలో పాలుపోక, నరాలు లాగేసిన ట్లుండెను "దుఃఖంతో నిరాశతో రోజులు గడించవలసినస్థితి ఒక్క రంగస్వామయ్యంగారి దుస్థితేగాదు, మా అందరి దుస్థితి అదే. రాజకీయరంగమున తీగి ఆశాకిరణములు అనుపించేలోపున యేదో విప్లవం జరుగవలసియుండేదేమో" అని శాస్త్రిగారనిరి.

రంగస్వామయ్యంగారు పత్రికాసంపాదకులగుటచే, తమకు తెలిసినవార్తను అందరికన్న ముందుగ ప్రకటించాలను ఆదుర్దాకలిగి, ఒకప్పుడు తాను సంతకంచేసిన రహస్యపత్రి నొకటి పత్రికలో ప్రకటించి తనపై తీవ్ర ఎదుర్కొనగావించి రనిరి. ప్రజాహితకార్యములకు హానిచేయుచర్య లేవయిన యున్నచో వాటిని ముందుగా బయటపెట్టి వారించుటకు, పత్రికాసంపాదకులు యిట్టిచర్యలు చేయవచ్చునుగాని, నిరపాయకరమగు రహస్యాలు తెలిసినా ప్రకటించరా దని శాస్త్రిగారు సూచించిరి. మరియు పత్రికాసంపాదకులు ప్రత్యేక రాజకీయపక్షాలలో చేరి వాటి నియమనిబంధనలకు కట్టుబడి యుండరాదనియు, ఎడంగా నుండి అన్నిపార్టీలను సమదృష్టితో చూచి విమర్శింపగల స్థితిలో నుండాలనియు సలహా చేసిరి.

రంగస్వామయ్యంగారు సర్వదా ఎవరో పెద్దనాయకులనెడకనే వుండేవారుగాని ప్రథమశ్రేణినాయకులు కాలేదు, కారణం? వారు "స్వంతపబ్బా" హాయించుకునే వారుకారు కనుక ప్రథమశ్రేణికి వచ్చుటకు ప్రక్కనకొంద రనుచరులు సదా పాగిడేవారుండాలి. ఇతరులను నిర్లక్ష్యంచేసి ముందుకు త్రోసుకొనివచ్చే స్వభావం ఉండాలి అది అతనికి లేదు- అని శ్రీనివాసశాస్త్రిగారు తెలిపిరి.

బంగోలు అబోతులు

ఒంగోలు ప్రాంతములందలి మంచి ఆబోతుల సంతతి నశించకుండుటకై ప్రభుత్వంవారు, రెండేండ్లకొకసారి ఏడాదిలోపు కోడెదూడలను 50 కొని, రెండేండ్లవరకు, గుంటూరుజిల్లాలో లాయపశువృద్ధి కేంద్రస్థానమునందు పెంచి, తరువాత మందలలో ఉపయోగించుటకై స్థానికసంస్థలకు కాని రైతులకుకాని విక్రయించాలని నిశ్చయించిరి. ఇందుకు మొదటిసారి 1944-45 సంలోన ఖర్చు 18516 మంజూరు చేసిరి.

పత్రునిక్రేతల లైసెన్సు

చేమగ్గాలపై నేసిన వస్త్రాలు తప్ప తక్కిన నూలువస్త్రాలు విక్రయించువారందరికి లైసెన్సు రుసుము విధించు 1937 సంలోన గావించిన చట్టమును రద్దుచేయుటకు మదరాసుప్రభుత్వంవారొక బిల్లు ప్రకటించిరి. లైసెన్సు రుసుము చాల తక్కువగ నున్నందునను వసూలుచేయు ఖర్చులు పిట్టనందునను, వస్త్రవిక్రయం పన్ను చట్టమువల్ల యీ చట్టముయొక్క ప్రయోజనం చేకూరుచున్నందునను, 1937 చట్టము అవసరం కనుక రద్దుచేయుచున్నామని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

బెజవాడలో రేషనింగు మే నుండి అమలులోకి రావచ్చు

బెజవాడ, ఏప్రిలు 1:

బెజవాడ పట్టణములో రేషనింగు అమలుజరుపుటకుగాను యేర్పాట్లు అతి చురుకుగా జరుగుచున్నవని మునిసిపాలిటీ లెక్కల ప్రకారం జనాభా 1 లక్ష పదివేలు అయితే రేషనింగు అధికారుల లెక్క ఒక లక్ష యేబదివేలవరకు పోతోంది

రేషనింగు అధికారులు కొత్తసమస్యలు యెదుర్కొనవలసివస్తోంది ఈ జిల్లా పరిపాలన యెక్కువ ప్రదేశం కాబట్టి, అదిగాకచాలమంది కూలీలు పాటకజనము నూకలతినే అలవాటు ఈ ప్రాంతమున యెక్కువ. నూకల రేషనింగు చేయుటకు రేషనింగు మాన్యువల్లో నే ప్రభుత్వము ఏర్పాటు చేయలేదు బెజవాడపట్టణము పరిహద్దులలో రోజుకుసుమారు 50 బస్తాల నూకలు కర్చు అవుతున్నట్లు తెలియుచున్నది అధికారులీవిషయమై యేమి చేయాలో తెలియకుండా వుంది. ప్రభుత్వమువారదీనివిషయమై శ్రద్ధతీసికొనవలసియున్నది. బెజవాడలో వడ్లమండి తయారుచేయబడే మరమరాలు, అటుకులుచేసుకొనేందుకు లైసెన్సు యిచ్చే యేర్పాట్లు చేయబడుచున్నవి. ఇందులేకుండా బెజవాడలో స్థిరనివాసం యేర్పరచుకొని యేపంచక్రింద కొలంగడుపుకొనున్న జనాభా కొంతమంది వున్నారు. వారికి రేషనింగుకార్డులు యిచ్చేందుకుకూడా యేర్పాట్లుచేస్తున్నారు.

అడుక్కుతినేవారి సమస్య

యేమీ ఆధారంలేకుండా అడుక్కుతినే కుటుంబాలు కొన్ని లేనివి. వాళ్ల రేషనింగుకార్డు యిస్తే వాళ్లదగ్గర డబ్బులేదు వాళ్లు రేషనింగుకార్డులు పట్టుటున్నారట కూడాను. మద్రాసులో అడుక్కుతినేవారి విషయమై కొంత చూసీ చూడనట్టు అధికారులు చూస్తున్నారట. అదే ప్రకారంగా యిక్కడకూడా జరగవచ్చునేమో రేషనింగుచట్టముయొక్క పూర్తి తప్పిళ్లు ప్రజలెవ్వరికీ తెలియవు. యేది చేస్తే అపరాధమో, యేది అపరాధముకాదో యెవరికీ తెలియదు.

రేషనింగ్ కోటా చాలదు

కొంతమంది పాటకజనానికి రోజుకుమనిషి కర్ణశేరుబియ్యము చాలకట వాళ్లు రేషనింగధికారులతో గోడుచెప్తున్నారట. మనిషి కర్ణశేరుబియ్యాకంటే యెక్కువ మానవమాత్రులు కియ్యడమునకు వీలులేదు. బెజవాడ చుట్టూ బియ్యము యెవరుగుండ దిగుమతులు అజమాయిషీ నిక్కచ్చిగా జరిపేదుకు దాదాపు 60 మంది చౌకీదార్లను ఉద్యోగించుతారట. వారిపైన ఒక డ్యూటీ తనాదీదారుగ్రేడు ఉద్యోగిని అజమాయిషీ చేసేందుకు వేస్తారు. బెజవాడ యాత్రాస్థలము కాబట్టి యాత్రీకులకు తాత్కాలికముగా వారుండే రోజులకు రేషనింగుకార్డు లిస్తారు. అతిసులుకూడా వారున్నన్నిరోజులకు రేషనింగు కార్డులను ఆఫీసునుండి తెచ్చుకోవచ్చు.

మే 1-వ తేదీనుండి రేషనింగు అమలులోకి రావచ్చు.

తిరుణాళ్ల సమయాలలోను యేవైనా పెద్ద సభలు, పుష్కరములటువంటి పవిత్రదినములలోను హోటళ్లకు కుటుంబాలకు రేషనింగు అడిగితే యెక్కువగా కూడా యిస్తారట.

బెజవాడలో కొంతమంది ధర్మాత్ములు ఒక యేడాదినుండి మధ్యాహ్నాన్నములో పేదవాండ్రకు ప్రతిదినము వచ్చినంతమందికి బియ్యమును వండించి గంజిరూపముగా పోయుచున్నారు. అట్లుచేసేవారిలో ముఖ్యులు చుండ్రు వెంకటరెడ్డిగారు, రావు బహద్దరు ఆలవాటి కుటుంబరావుగారు. రేషనింగుచట్టము ఈ ధర్మకార్యాలకు ఒప్పుకోదు. కాబట్టి ఆపివేయవలసివచ్చుచున్నది. కాన పేదవాండ్రకు చాలా ఇబ్బంది కలుగచేసినవారౌతున్నారు.

బెజవాడలో వున్నవి 24 వార్డులు రేషనింగు చిల్లర అమ్మకము దుకాణములుసుమారు 70 వరకూ యేర్పాటు చేయబడునని తెలియుచున్నది. ఇదివరకుబియ్యము వర్తకులకే లైసెన్సుల నిచ్చి అమ్మించెదరు.

"లాభంలేదు! నాశక్తి ఉడిగింది!"


నేను పూర్తిగా అలిసిపోయినాను. నిరిగాఆడలేను. నామీలంగా నీఆటకూడా పాడవుతుంది అని తనస్నేహితునికి చెప్పగలవాడు విజాయితీ మనిషి. అటువంటిధైర్యం మీకున్నదా? మీ శక్తి యావత్తూ ఉడిగిపోయిందని మీ ఆఫీసు యజమానితో అసలు చెప్పగలరా?
రేపటికల్లా మరోమనిషికండి!
అలంబిక్‌వారి నెర్వికోన్ మిమ్ము ఇటువంటి దుర్గతినుండి తప్పక రక్షించగలదు. ఇంతకంటెకూడా ముఖ్యమైనదేమంటే, నిస్సత్తువ ఎర్పడి మీ ఆరోగ్యం భగ్నంఅయే చిహ్నాలు కనిపించినస్థితిలో అది మీకు నూతనారోగ్యమూ, శక్తి చేకూర్చగలదు. అది నరాలను సరిచెయ్యటంలో పెట్టిందిపేరు గనుక "నరాల మీద జీవించటం" అనే దుస్థితిని సరిచెయ్యగలదు. రుగ్మత ఏర్పడేవరకూ అశ్రద్ధచేయక మీ ఆరోగ్యంలో లోపం కలిగినట్టు తోచినయెడల వెంటనే నెర్వికోన్ పుచ్చుకోటం ప్రారంభించి దానితోపాటు అధికంగా విశ్రాంతికూడా తీసుకోండి.
నెర్వికోన్
నిస్సత్తువను హరించి బలంచేకూర్చును
అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్. బరోడా
AL 214

నూనె ఫిల్టరు! నూనె ఫిల్టరు!! నూనె ఫిల్టరు!!!

ఏనూనె అయినా 12 గంటలలో 250 డబ్బాలు శుభ్రంచేయవచ్చును. దానికి కావలసిన పంపు, కార్కు, ఫిల్టరుగుడ్డ మొదలైన సామానులన్ని సప్లయిచేయబడును. పనిచేయించటానికి 2 హెచ్. పి. చాలును. వివరాలకు వ్రాసి తెలిసికొనుడు.
GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. 1 a (2-91)

CLERKS WANTED
Indian Army Corps of Clerks
[illegible] and opportunities for well educated men in the Indian Army Corps of Clerks. Candidates selected will be employed in a clerical capacity in Military Headquarters Offices, and will be enrolled as combatants with liability for General Service. On enrolment they will be promoted to the rank of Havildar Grade III.

Period of employment:— Duration of war and 12 months thereafter if services be so long required.

Training:— A period of 2 to 3 months training at the I.A.C.C. Depot prior to posting to Military Headquarters Offices.

Qualifications.—Age 17½ to 35 years and physically fit for General Service. A good knowledge of written and spoken English is essential and candidates must have passed Intermediate Examination, but promising Matriculates who can pass the prescribed test may be accepted.

In additon to good pay all men in the I.A.C.C. receive FREE accommodation, clothing, wholesome food, expert medical attention and numerous privileges and concessions.

RATES OF PAY:—

Rank & Grade	Pay of Rank	Pay of Grade	Total
Havildar III Grade	Rs. 27/-	Rs. 38/-	Rs. 65/-
" II "	Rs. 27/-	Rs. 50/-	Rs. 77/-
" I "	Rs. 27/-	Rs. 60/-	Rs. 87/-
Jemadar	Rs. 75-5-100	Rs. 60/-	Rs. 135-5-160

Apply to the nearest address given below:—

BANGALORE: Cubbon Road.
MADRAS: Pudupet Lines, Mount Road, P. O.
COIMBATORE: Trichy Road.
TRICHINOPOLY: Madura Road.
TRIVANDRUM: Bharat Building, Railway Station Road.
BEZWADA: "Sorab Manor", Bunder Road.
ERNAKULAM: Sri Rama Varma Club Building, Cochin State.

CPU. 463.—Size 11" x 3 Cols. (Revised.)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madraas.